# చొరబాటుదారులను బాధితులుగా చూపిస్తున్న కాంగ్రెస్

కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం విమర్శల వర్షం గుప్పించారు. అసోంలో చొరబాటుదారులకు కాంగ్రెస్ మద్దతు ఇస్తోందని, అక్రమ భూఆక్రమణలకు వ్యతిరేకంగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అడ్డుకుంటోందని ఆరోపించారు. బార్పేటలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన, చొరబాటుదారులను 'బాధితులు'గా పరిగణించే చట్టాలను తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని, దీని ద్వారా స్వదేశీ ప్రజలు ప్రమాదంలో పడుతుందని మోదీ పేర్కొన్నారు. "బీజేపీ అసోంలోని అక్రమ భూఆక్రమణలను అరికట్టాలని చూస్తోంది. కానీ కాంగ్రెస్ బహిరంగంగానే చొరబాటుదారులకు మద్దతు ఇస్తోంది. పైగా అక్రమ ఆక్రమణలకు అడ్డుకట్టవేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకిస్తోంది. అసోంలో కాంగ్రెస్ ఎలాంటి చట్టాన్ని తీసుకురావాలని అనుకుంటోందంటే, ఎవరైనా చొరబాటుదారుడు అనే పదాన్ని ఉపయోగిస్తే, వారు జైలుకు వెళ్లే పరిస్థితి వస్తుంది. కాంగ్రెస్? పార్టీ చట్టంలోనే చొరబాటుదారులను 'బాధితులు'గా పరిగణిస్తుంది. దీని వల్ల మెజారిటీ స్వదేశీ ప్రజలు జైలు శిక్ష ముప్పును ఎదుర్కోవాల్సి వస్తుంది." 'శ్రీమంత శంకరదేవ, మాధవదేవ, దామోదరదేవ, హరిదేవ్ మొదలైన వైష్ణవ సాధువుల పవిత్ర మఠాలకు చెందిన వేల బిగాల భూమి బార్పేటలో ఉంది. ఆ భూమిని చొరబాటుదారులు ఆక్రమించుకునేందుకు కాంగ్రెస్ అనుమతించింది. దీనితో చాలా భూభాగం అక్రమ ఆక్రమణలకు గురైంది' అని మోదీ ఆరోపించారు.



**కాంగ్రెస్‌కు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యం!**

అసోం సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని నొక్కి చెబుతూ, బోడో సామాజిక వర్గానికి చెందిన 'హుదుమ్ పూజ', కోచ్?–రాజ్?బోంగ్శి వర్గానికి చెందిన 'బాతౌ' అనేవి అసోం సంస్కృతి, ప్రకృతి, విశ్వాసాల మధ్య ఉన్న సామరస్యానికి ఉదాహరణలుగా ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం రాష్ట్ర ప్రయోజనాల కంటే, రాజకీయ అధికారానికే అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, అందువల్ల అసోం సంప్రదాయాలకు గొప్ప నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు.

**మహిళా రిజర్వేషన్స్ వల్ల నో ప్రోబ్లం!**

మహిళా రిజర్వేషన్ చట్టం అమలు కోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తుండడంపై విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. దీనిపై కూడా మోదీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వల్ల ఏ రాష్ట్ర ప్రాతినిధ్యానికీ భంగం వాటిల్లదని ఆయన పేర్కొన్నారు. అందువల్ల అన్ని రాజకీయ పార్టీల నేతలు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈశాన్య, దక్షిణాది రాష్ట్రాల్లో అమలులో ఉన్న జనాభా నియంత్రణ చర్యల గురించి కూడా ఆయన ప్రస్తావించారు.

"ఏప్రిల్ 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటికే ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో మేము చర్చించాం. దేశంలోని సోదరీమణుల, కుమార్తెల హక్కులకు సంబంధించిన ఈ పనిని ఏకగ్రీవంగా ముందుకు తీసుకెళ్లాలని మేము అందరినీ కోరాం. అయితే కొందరు వ్యక్తులు ఈ గొప్ప కార్యంపై గందరగోళం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు. వాస్తవానికి దేశంలోని అన్ని రాష్ట్రాలు దీనివల్ల ప్రయోజనం పొందుతాయి. దీని వల్ల ఏ రాష్ట్రానికి నష్టం వాటిల్లదు. జనాభా నియంత్రణ ఎక్కువగా ఉన్న ఈశాన్య రాష్ట్రాలు కావచ్చు లేదా దక్షిణాది రాష్ట్రాలు కావచ్చు. వారి ప్రాతినిధ్యం ఏమాత్రం తగ్గదు. మహిళల కోసం అదనపు సీట్లు కేటాయించేలా మేము ఏర్పాట్లు చేస్తున్నాం. అలాగే ప్రస్తుతం ఉన్న సీట్లను మరింత పెంచాల్సిన అవసరం ఉంది. అందుకే, ఈ చట్టాన్ని అందరూ కలిగి ఆమోదించేలా రాజకీయ పార్టీల నేతలపై ఒత్తిడి తీసుకురావాలని నేను ప్రత్యేకంగా అసోం సోదరీమణులను కోరుతున్నాను."

**డీలిమిటేషన్?**

దేశంలోని నియోజకవర్గాల పునర్విభజన కోసం 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా నిర్ణయించారు. దీనికి అనుగుణంగా డీలిమిటేషన్ చట్టాన్ని సవరించనున్నారు. ఈ చట్టాన్ని ఆమోదించడానికి 2/3వ వంతు మెజారిటీ అవసరం. అందుకే ప్రతిపక్ష పార్టీల మద్దతు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఏప్రిల్? 16 నుంచి జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లోనే దీనిపై చర్చించనున్నారు.

# 'సీఎం దేవుడేమీ కాదు!

ప్రధాని నరేంద్ర మోదీ, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్? ఇద్దరూ 'అహంకారులు' అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. వాళ్లిద్దరూ ప్రజలతో కలిసి పనిచేయడం కంటే, వారిపై పాలన సాగించాలనే మనస్తత్వం కలిగినవారని ఆయన ఆరోపించారు. కేరళలోని త్రిస్సూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మాట్లాడిన రాహుల్? గాంధీ, కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్, అధికార ఎల్?డీఎఫ్? మధ్యే ఉంటుందన్నారు. అయితే ఎల్‌డీఎఫ్‌కు బీజేపీ లోపాయికారంగా సహకరిస్తోందని విమర్శించారు. "ఎల్‌డీఎఫ్‌కు ఒక అదృశ్యహస్తం సహాయం చేస్తోంది. ప్రస్తుత ప్రభుత్వం నిజమైన వామపక్షంలా పరిపాలన చేయడం లేదు. దీన్ని అధికార సీపీఎం కార్యకర్తలు కూడా అంగీకరిస్తారు. వాస్తవానికి దేశవ్యాప్తంగా చూసుకుంటే బీజేపీ తన ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్? అని భావిస్తోంది. కేరళలో అయితే కాంగ్రెస్? నేతృత్వంలోని యూడీఎఫ్?ను ప్రధాన ప్రత్యర్థిగా చూస్తోంది. దీనికి నిదర్శనం ఏమిటంటే, ప్రధాని మోదీ ఇతర చోట్ల తన ప్రసంగాల్లో దేవుడు, దేవాలయాలు, మతం గురించి మాట్లాడతారు. కానీ కేరళలో సీపీఎం నాయకులతో సంబంధం ఉన్న శబరిమల బంగారం మాయమైన అంశంపై మాత్రం మాట్లాడరు. ఎందుకంటే కేరళ ముఖ్యమంత్రిని, సీపీఎంను రక్షించాలని ఆయన కోరుకుంటున్నారు. ఎల్?డీఎఫ్?ను కాపాడడం కోసం ఆయన కేరళలో దేవుడిని, హిందూత్వాన్ని, దేవాలయాలను మర్చిపోయారు."



**నన్ను టార్గెట్ చేశారు!**

ప్రతిపక్ష నేతల విషయంలో బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను తమ ఇష్టారీతిన ఉపయోగించుకుంటున్నాయని రాహుల్ గాంధీ విమర్శించారు. "నేను వారిని విమర్శిస్తున్నాను కాబట్టి నా ప్రభుత్వ నివాసాన్ని, నా పార్లమెంట్ సభ్యత్వాన్ని లాగేసుకున్నారు. నాపై కేసులు పెట్టి, విచారణ చేశారు. కానీ కేరళ ముఖ్యమంత్రిని, ఆయన కుటుంబాన్ని మాత్రం తాకడం లేదు. ఆయనపై ఈడీ, సీబీఐ చర్యలు లేవు" అని రాహుల్ గాంధీ ఆరోపించారు. 'మేము ఇక్కడ ఒక పార్టనర్‌షిప్‌నకు (బీజేపీ, ఎల్‌డీఎఫ్) వ్యతిరేకంగా పోరాడుతున్నట్లు స్పష్టమవుతోంది. మణిపుర్‌లో మంటలు పెట్టినవారు, ఛత్తీస్‌గఢ్‌లో నర్సులపై దాడి చేసినవారు, మత ప్రాతిపదికను భారతదేశాన్ని విభజించి ద్వేషాన్ని, హింసను వ్యాప్తి చేస్తున్నవారే ఆ భాగస్వాములు' అని రాహుల్ గాంధీ అన్నారు.

**సీఎం దేవుడేమీ కాదు!**

విజయన్ చిత్రంతో ఉన్న 'హూ ఎల్స్' (ఇంకెవ్వరు) అనే నినాదం ఉన్న ఎల్?డీఎఫ్? ప్రచార బోర్డులపై కూడా రాహుల్ విమర్శలు గుప్పించారు.? 'కేరళను పాలించడానికి ముఖ్యమంత్రి దేవుడు ఏమీ కాదు. రాష్ట్రంలో అపారమైన మేధస్సు, సామర్థ్యం ఉన్న మహిళలు, ప్రతిభావంతులు ఎందరో ఉన్నారు' అని పేర్కొన్నారు. హూ ఎల్స్? అనే నినాదం రాష్ట్ర ప్రజలను కించపరచడమేనని, అది అహంకారానికి పరాకాష్టగా అభివర్ణించారు. 'మేము పోరాడుతున్నది సరిగ్గా ఇలాంటి అహంకార పూరిత మనస్తత్వంతోనే. మోదీ, అమిత్? షా, అసోం సీఎం హిమంత బిశ్వ శర్మలది కూడా ఇదే మనస్తత్వం. తాము ప్రజలను పాలించడానికే ఇక్కడ ఉన్నామనే భావన వాళ్లది. అయితే తాము మాత్రమే పాలించగలమని చెప్పుకోవడానికి ఇది మహారాజుల కాలం కాదు' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**బీజేపీతో సీపీఎం డీల్**

మరోవైపు, కేరళలో ఏప్రిల్ 9న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం సీపీఎం నేతృత్వంలోని కూటమితో బీజేపీ డీల్ కుదుర్చుకుందని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. 10 ఏళ్లపాటు అధికారంలో కొనసాగడం కోసం అధికార ఎల్‌డీఎఫ్ తన సిద్ధాంతాలు, జవాబుదారీతనం, బాధ్యతల విషయంలో పూర్తిగా రాజీపడిందని ఆమె విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర కేరళ జిల్లాలోని పెరవూర్?లో జరిగిన ఓ మీటింగ్?లో వయనాడ్ ఎంపీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

# పుష్కలంగా ఆహార నిల్వలు

పశ్చిమాసియా సంక్షోభం కారణంగా దేశంలో నిత్యావసర వస్తువుల ధరల్లో ఎటువంటి అసాధారణ హెచ్చుతగ్గులేమీ లేవని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశవ్యాప్తంగా హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లలో ధరలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాలకు, అలాగే ఏవైనా అత్యవసర పరిస్థితులకు సరిపడా గోధుమలు, బియ్యం నిల్వలు తమ వద్ద ఉన్నాయని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి అనుపమ్ మిశ్రా వ్యాఖ్యానించారు. "దేశంలో ఆహార భద్రత పరిస్థితిని వినియోగదారుల వ్యవహారాల శాఖ నిశితంగా గమనిస్తోంది. ఆహార పదార్థాల ధరలను పర్యవేక్షిస్తున్నాం. అలాగే ఆహార పదార్థాల నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి కూడా ప్రయత్నాలు చేస్తున్నాం. దేశవ్యాప్తంగా ఉన్న 528 కేంద్రాల నుంచి వినియోగదారుల వ్యవహారాల శాఖ ప్రతిరోజూ 40 రకాల వస్తువుల ధరలను పొందుతుంది. హోల్‌సేల్, రిటైల్ ధరలు మొబైల్ యాప్‌లో అప్డేట్ చేస్తున్నాం. ఇప్పటివరకు మేము గమనించిన వరకు నిత్యావసర వస్తువుల ధరల్లో ఎటువంటి అసాధారణ హెచ్చుతగ్గులు లేవు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది పప్పుధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా ఉంది. ప్రభుత్వం వద్ద 28 లక్షల టన్నుల పప్పుధాన్యాల బఫర్ స్టాక్ ఉంది. ఉల్లిపాయలు, బంగాళదుంప, టమాటాల ఉత్పత్తి దాదాపు గతేడాది స్థాయిలోనే ఉంది." అని అనుపమ్ మిశ్రా పేర్కొన్నారు.

**'రాష్ట్రాలతో సంప్రదింపుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు'**

1955 నాటి నిత్యావసర వస్తువుల చట్టం ప్రకారం, వస్తువుల బ్లాక్ మార్కెటింగ్ లేదా నిల్వలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని అనుపమ్ మిశ్రా వెల్లడించారు. ఈ విషయంపై తాము రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, నిల్వల విషయంలో రాష్ట్రాలతో నిరంతరాయంగా సంప్రదింపులు జరిపేందుకు ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

**'దేశంలో మూడు రెట్లు అధికంగా ఆహార నిల్వలు'**




ప్రస్తుత బఫర్ నిబంధనల కంటే మూడు రెట్లు అధికంగా దేశంలో ఆహార ధాన్యాల నిల్వలు ఉన్నాయని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ సంయుక్త కార్యదర్శి సి. శిఖ తెలిపారు. దేశంలో ప్రస్తుతం సుమారు 222 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలు, దాదాపు 380 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. దీంతో మొత్తం ఆహార నిల్వలు సుమారు 602 లక్షల మెట్రిక్ టన్నులకు చేరాయని పేర్కొన్నారు. ఈ నిల్వలు ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాలను, అలాగే ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే వాటిని తీర్చడానికి సరిపోతాయని వ్యాఖ్యానించారు. "ఇండోనేసియా, మలేసియా, రష్యా, ఉక్రెయిన్, అర్జెంటీనా, బ్రెజిల్ వంటి కీలక భాగస్వాముల నుంచి భారత్‌కు దిగుమతులు నిలకడగా కొనసాగుతున్నాయి. ఇది మొత్తం సరఫరా స్థిరత్వానికి దోహదపడుతోంది. ఆవాలు ఉత్పత్తి మెరుగుపడటం వల్ల, ముఖ్యంగా వంట నూనెల విభాగంలో దేశీయ లభ్యత కూడా బలపడింది." అని స్పష్టం చేశారు.

**రెండు రోజుల్లో 2 భారతీయ నౌకలు హర్మూజ్‌ను దాటాయి : ముకేశ్ మంగళ్**

పశ్చిమాసియా ప్రాంతంలోని భారతీయ నావికులందరూ సురక్షితంగా ఉన్నారని, అక్కడ సముద్ర కార్యకలాపాలు స్థిరంగా కొనసాగుతున్నాయని పోర్ట్స్, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ముకేశ్ మంగళ్ వెల్లడించారు. గత 24 గంటల్లో భారత జెండా ఉన్న నౌకలకు సంబంధించి ఎలాంటి దుర్ఘటనలు జరగలేదని పేర్కొన్నారు. గత రెండు రోజుల్లో ఎల్‌పీజీని తీసుకువెళ్తున్న భారత జెండా కలిగిన రెండు నౌకలు గ్రీన్ సంఘ్వి, గ్రీన్ ఆశా హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటాయని తెలిపారు. పశ్చిమ పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో ప్రస్తుతం 16 భారత జెండా కలిగిన నౌకలు ఉన్నాయని, వాటిలో మొత్తం 433 మంది భారతీయ నావికులు ఉన్నారని చెప్పారు.

**ఎల్‌పీజీ దిగుమతుల్లో సవాళ్లు : సుజాత శర్మ**

రష్యా చమురును దిగుమతి చేసుకునేందుకు భారత్‌కు అమెరికా ఇచ్చిన గడువు ముగిసిపోయినప్పటికీ, భౌగోళిక రాజకీయ అవాంతరాలు ఉన్నప్పటికీ భారత్ స్థిరమైన ఇంధన లభ్యతను కొనసాగించగలిగిందని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ తెలిపారు. అయితే ఎల్‌పీజీ దిగుమతులు, సహజ వాయువు సరఫరాలలో సవాళ్లు కొనసాగుతున్నాయని చెప్పారు. దేశం ముడి చమురు సేకరణ వ్యూహం పటిష్టంగా ఉందని అన్నారు. దేశంలో చమురు శుద్ధి కర్మాగారాలు పూర్తి స్థాయిలో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

"ఎల్‌పీజీ విషయంలో పరిస్థితి మరింత సంక్లిష్టంగా ఉంది. దేశ ఎల్‌పీజీ దిగుమతుల్లో గణనీయమైన భాగం అంటే సుమారు 60 శాతం గతంలో ఒక నిర్దిష్ట ప్రాంతం నుంచి దిగుమతి అయ్యేది. ప్రస్తుతం ఆ ప్రాంతం భౌగోళిక రాజకీయ అస్థిరతతో ప్రభావితమైంది. దీంతో ఎల్‌పీజీ దిగుమతుల్లో తగ్గుదల కనిపిస్తోంది. ఇది కొంత ఆందోళన కలిగించే విషయం." అని సుజాత శర్మ అభిప్రాయపడ్డారు.

**ఇరాన్ నుంచి సేఫ్‌గా భారత్‌కు వచ్చిన 1777 మంది**

పశ్చిమాసియాలో యుద్ధం వేళ అర్మేనియా, అజర్‌బైజాన్‌ల మీదుగా ఇరాన్ నుంచి 1,777 మంది భారతీయులను స్వదేశానికి తీసుకొచ్చామని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ సోమవారం తెలిపింది. ఇరాన్, అర్మేనియా, అజర్‌బైజాన్ దేశాల అధికారుల సహకారంతో ఇది సాధ్యమైందని పేర్కొంది. టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం ఇండియన్స్ తరలింపు ప్రయత్నాలను చురుకుగా సమన్వయం చేస్తోందని చెప్పింది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు.

## పాకిస్థాన్ బెదిరింపులపైనా మోదీ స్పందించలేదు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి విరుచుకుపడ్డారు. కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్థాన్ రక్షణ మంత్రి హెచ్చరిస్తుంటే, మోదీ మౌనం వహించడం దారుణమన్నారు. బంగాల్ ఎన్నికల పర్యటనలో ఆయన ఆ విషయం గురించి ఎందుకు ప్రస్తావించలేదని మండిపడ్డారు. ఆయన బంగాల్‌లో జరిగే ఎన్నికలను పట్టించుకుంటారు కానీ, పాక్ బెదిరింపులకు పాల్పడినా ఒక్క మాట కూడా మాట్లాడరని దుయ్యబట్టారు. దాయాది దేశం బెదిరింపులకు మౌనం వహించినందుకు గానూ మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం నాడియా జిల్లాలో జరిగిన ఎన్నికల సభలో మమతా ఈ మేరకు వ్యాఖ్యానించారు. "పాకిస్థాన్ రక్షణ మంత్రి చేసిన ప్రేలాపణలను బంగాల్‌లో సభలో ప్రధాని ఎందుకు ప్రస్తావించలేదు పాక్ కోల్‌కతాపై దాడి చేస్తామని చెప్పినప్పుడు, మేం కఠిన చర్యలు తీసుకుంటాం అని మోదీ ఎందుకు అనలేదు? దేశానికి వచ్చే ఏ బెదిరింపునైనా మనం ఎలాగైతే అంగీకరించమో, అలాగే కోల్‌కతాకు వచ్చే హెచ్చరికలను కూడా మేం చూస్తూ ఊరుకోం"

**మమతా బెనర్జీ వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపడ్డ బీజేపీ**

మరోవైపు, బీజేపీని ఉద్దేశిస్తూ సీఎం మమత బెనర్జీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. బంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు పహల్గాం తరహా దాడికి బీజేపీ బ్లూప్రింట్ సిద్ధం చేసిందా అని మమత ప్రశ్నించారు. మోదీ మౌనం వెనుక ఏదైనా బ్లూప్రింట్ ఉందా? ఎన్నికల ముందు మరో పహల్గాం దాడి జరగబోతోందా అని ప్రశ్నించారు. కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామంటే భారత పౌరులుగా తాము సహించమని మమత తెలిపారు. అయితే, మమతా బెనర్జీ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఆమె ఇలాంటి బాధ్యతారాహిత్యమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తింది. పహల్గాం ఉగ్రదాడిని మమత బ్లూప్రింట్ అని పేర్కొనడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేసింది.

**అసలేం జరిగింది**

భవిష్యత్తులో భారత్ ఏదైనా దాడులకు పాల్పడితే, కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని ఇటీవల పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ పేర్కొన్నారు. ప్రతిదాడులను ఆ ప్రాంతం వరకూ తీసుకెళ్తామంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎక్కడైనా కొంతమంది మృతదేహాలను పడేసి, వారు ఉగ్రవాదులేనని నమ్మించేలా భారత్ బూటకపు ఆపరేషన్ రూపొందించినట్లు నివేదికలు ఉన్నాయంటూ ఆయన ప్రేలాపణలు చేశారు. అయితే, వాటికి కచ్చితమైన ఆధారాలు ఆయన చూపలేదు. ఇది జరగడానికి ముందు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్ యుద్ధాన్ని అవకాశంగా తీసుకొని పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన చాలా తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఇందుకుగానూ ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత చేపట్టిన వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లను ఆయన ఉదహరించారు.

**బంగాల్ ఎన్నికల సమరం**

ఇదిలా ఉండగా, అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గరపడుతున్న తరుణంలో బంగాల్?లో రాజకీయాలు రోజురోజుకీ మరింత హీటెక్కుతున్నాయి. ప్రధాన పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నాయి. ఈ క్రమంలో నదియా జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మమతా కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్, డీఎంకే మధ్య రహస్య ఒప్పందం ఉందని మమతా విమర్శించారు. బంగాల్‌కు చెందిన అనేక మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తమిళనాడుకు ఎన్నికల పరిశీలకులుగా పంపించారని ఆరోపించారు. అయితే, ఎన్నికల వేళ ఇతర రాష్ట్రాల్లో కొంతమంది అధికారులను బదిలీ చేస్తే, బంగాల్‌లో మాత్రం దాదాపు 500 మంది అధికారులను బదిలీ చేశారని దుయ్యబట్టారు. ఈ చర్యల వల్ల రాష్ట్ర అభివృద్ధి పనులు దెబ్బతిన్నాయని వ్యాఖ్యానించారు. అలాగే, బంగాల్‌లో కీలక స్థానాల్లో తమ అనుకూల అధికారులను నియమించి స్వేచ్ఛగా వ్యవహరించేలా ప్రయత్నిస్తున్నారని బీజేపీ ఉద్దేశిస్తూ మమతా ఆరోపణలు చేశారు. మరోవైపు, ఏప్రిల్ 8న తాను భవానీపుర్ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు మమతా ప్రకటించారు. అయితే, ఎన్నికల అనంతరం దేశవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీలను ఐక్యం చేసే దిశగా పనిచేస్తానని మమత తెలిపారు. కాగా, 294 అసెంబ్లీ స్థానాలకు గానూ బంగాల్?లో ఏప్రిల్? 23, 29 రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. అలాగే మే 4న ఫలితాలు విడుదల కానున్నాయి.

## సోమవారంలోపే 60లక్షల క్లెయిమ్‌ల పరిష్కారం

బంగాల్ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ జాబితా నుంచి తొలగించిన సుమారు 60 లక్షల మంది క్లెయిమ్?లు, అభ్యంతరాలను సోమవారం లోపే పరిష్కరించనున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర బలగాలను ఉపసంహరించేది లేదని స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్? ఎం. పాంచోలిలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం, కోల్‌కతా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాసిన లేఖను ఉటంకిస్తూ, సోమవారం మధ్యాహ్నం నాటికి దాదాపు 60 లక్షల కేసుల్లో 59.15 లక్షల క్లెయిమ్‌లను జ్యుడీషియల్ అధికారులు పరిష్కరించారని పేర్కొంది. "గతంలో జరిగిన పరిణామాలను పరిగణనలోకి తీసుకుని, బంగాల్ నుంచి కేంద్ర బలగాలను ప్రస్తుతానికి ఉపసంహరించుకోవడం జరగదు. ఒకవేళ రాష్ట్ర యంత్రాంగం విఫలమైతే, తరువాత ఏం చేయాలో మేం ఆలోచిస్తాం" అని సీజేఐ పేర్కొన్నారు. ఇటీవల జ్యుడీషియల్ అధికారులపై ఘెరావ్ చేసిన మాల్దా జిల్లాలో కూడా దాదాపు 8 లక్షల కేసులు పరిష్కారం అయ్యాయని సర్వోన్నత ధర్మాసనం గుర్తించింది. మరోవైపు ఈసీ తరఫున హాజరైన సీనియర్ అడ్వొకేట్ డీఎస్ నాయుడు, మిగిలిన క్లెయిమ్‌లను ఈ రోజులోపే పూర్తి చేస్తామని, సోమవారం రాత్రికి అనుబంధ ఓటర్ల జాబితాను ప్రచురిస్తామని కోర్టుకు తెలిపారు. అయితే పెండింగ్?లో ఉన్న డిజిటల్ సంతకాల అప్‌లోడింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు ఏప్రిల్ 7 వరకు గడువు కావాలని ఆయన అడగగా, అందుకు కోర్టు అనుమతించింది. మరోవైపు బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ తరఫున హాజరైన సీనియర్ అడ్వొకేట్ శ్యామ్ దివాన్?, ఓటర్ల తొలగింపు సవాళ్లను విచారణ చేయడానికి ఏర్పాటు చేసిన 19 అప్పిలేట్ ట్రిబ్యునళ్లు ఇంకా పూర్తి స్థాయిలో పనిచేయడం లేదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు, ఈ ట్రిబ్యునళ్ల కోసం ఏకరీతి విధివిధానాలను రూపొందించడానికి ముగ్గురు మాజీ సీనియర్? న్యాయమూర్తులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని కోల్?కతా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఆదేశించింది. అంతేకాదు అప్పీళ్లను వేగంగా పరిష్కరించేందుకు వీలుగా ఏప్రిల్ 7 నాటికి మార్గదర్శకాలను ఖరారు చేయాలని ఆ కమిటీని కోరింది. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులకు గల కారణాలను పరిశీలించే అధికారం సదరు ట్రిబ్యునళ్లకు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలాగే ఆన్?లైన్?లో అప్లోడ్ చేయని డాక్యుమెంటరీ ఆధారాలను కూడా సమీక్షించే అధికారం దానికుంటుందని తేల్చిచెప్పింది. మరోవైపు రివిజన్ ప్రక్రియలో జ్యుడీషియల్ అధికారులకు ఎదురవుతున్న బెదిరింపులు, ఆటంకాలపై సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. భద్రత కల్పించడంలో రాష్ట్ర యంత్రాంగం విఫలమైతే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అంతేకాదు, ట్రిబ్యునళ్లు సమర్థవంతంగా, నిష్పక్షపాతంగా పనిచేసే వాతావరణాన్ని సృష్టించాల్సిన అవసరం ఉందని ధర్మాసనం నొక్కి చెప్పింది. ఈ సందర్భంగా, 'ఎన్నికల కమిషన్ పాత్ర ఓటర్ల భాగస్వామ్యాన్ని విస్తరించడమే తప్ప, నియంత్రించడం కాదు' అని జస్టిస్ బాగ్చీ వ్యాఖ్యానించారు.

**మాల్దా ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు**

బంగాల్‌లోని మాల్దా జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ చేపడుతున్న ఏడుగురు జ్యుడీషియల్ అధికారులపై దాడి చేసి, ఘెరావ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసును సుప్రీంకోర్టు సోమవారం 'ఎన్ఐఏ'కు బదిలీ చేసింది. ఇందుకు తనకున్న విశేషాధికారాలను (ప్లీనరీ పవర్స్) ఉపయోగించింది. ఈ సందర్భంగా సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. 'బంగాల్ బ్యూరోక్రసీ విశ్వసనీయత దిగజారుతోంది. సచివాలయం, ప్రభుత్వ కార్యాలయాల్లోకి కూడా రాజకీయాలను తీసుకువస్తున్నారు' అని మండిపడింది. మాల్దా ఘటనలో రాష్ట్ర పోలీసులు అరెస్టు చేసిన 26 మంది నిందితులు ప్రస్తుతం జ్యుడీషియల్? కస్టడీలో ఉన్నప్పటికీ, వారిని ఎన్?ఐఏ విచారణ చేయాలని కోర్టు ఆదేశించింది. అంతేకాదు, ఏప్రిల్ 1న జ్యుడీషియల్ అధికారులను ఘెరావ్ చేసిన సమయంలో కోల్?కతా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేసిన ఫోన్? కాల్స్?ను ఎత్తని బంగాల్? ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దుష్యంత్? నారియాలను సుప్రీంకోర్టు తీవ్రంగా మందలించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వెంటనే క్షమాపణ చెప్పాలని చీఫ్? సెక్రటరీని ఆదేశించింది. మాల్దా ఘటన ఏదో యాదృచ్ఛికంగా జరిగింది కాదని, అది ముందస్తు ప్రణాళికతో, దురుద్దేశంతో చేసిన దాడి అని న్యాయస్థానం అభిప్రాయపడింది.

# మరో అడుగు

-మొదటిపేజీ తరువాయి

వర్గాలు పేర్కొన్నాయి.

విజయోత్సవం: అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన నేపథ్యంలో అమరావతి ప్రాంత ప్రజలు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా సంబరాలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. అలాగే మంత్రి లోకేశ్? అమరావతికి పట్టిన గ్రహణం వీడిందని ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత వచ్చినరోజు సాయంత్రం 7 గంటలకు ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి ఈ చారిత్రాత్మక విజయాన్ని జరుపుదామని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రజలంతా ఇళ్ల ముందు దీపాలు వెలిగించి ర్యాలీలు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల సంబరాల్లో భాగంగా ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అని నినదించారు. కేక్ కట్ చేసి టపాసులు పేల్చారు. విజయోత్సవ సంబరాల్లో కూటమి నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రవాసాంధ్రుల సంబరాలు: కలల రాజధాని అమరావతికి చట్టబద్ధతపై దేశ విదేశాల్లోనూ ఆంధ్రులు వేడుకలు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధమైన గుర్తింపునిచ్చే బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడంపై పలుదేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రులు సంబరాలు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా అమెరికాలోని కాలిఫోర్నియా బే ఏరియాలో ఉన్న డబ్లిన్, ప్లజెంటన్ నగరాల్లో ఎన్నారై తెలుగుదేశం పార్టీ నేత శ్రీకాంత్ దొడ్డపనేని ఆధ్వర్యంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఇది ఆంధ్రప్రదేశ్‌కు చరిత్రాత్మక ఘట్టమని, ప్రతి ఆంధ్రుడికీ గర్వకారణమని పలువురు అన్నారు. ఇది తెలుగు ప్రజల



విజయమని, దేవతల రాజధాని అమరావతికి భగవంతుడి ఆశీర్వాదం ఉన్నందున దీని ఎదుగుదలను ఎవరూ ఆపలేరని తెలిపారు.

జగన్? కొత్త పాట: ఇదిలావుంటే వైఎస్సార్సీపీ అధినేత జగన్? మాత్రం కొత్త రాగం అందుకున్నారు. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు ప్రాంతంలో 'మావిగన్?' పేరుతో రాజధాని ఏర్పాటు చేయాలని సూచించారు. అయితే దీనిపై కూటమి నేతలు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమరావతికి రాజధానిగా చట్టబద్ధత వస్తున్న నేపథ్యంలో మళ్లీ ప్రాంతాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.


# తుది దశకు భోగాపురం విమానాశ్రయం పనులు

-మొదటిపేజీ తరువాయి

వాయువేగంతో కొనసాగుతున్నాయి. ఎల్అండ్‌టీ ద్వారా ఈ ప్రాజెక్టును జీఎంఆర్ చేపట్టిన విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయానికి 31.80% మాత్రమే విమానాశ్రయ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఈ ఏడాది మార్చి నెలాఖరుకు 97% పనులు పూర్తి కావడం విశేషం.

ఎర్త్ రన్‌వే పనులు 100% పూర్తి : విమానాశ్రయ నిర్మాణాన్ని చేపడుతున్న జీఎంఆర్ సంస్థ ప్రతినిధులతో మంత్రి చర్చించారు. అనంతరం విలేకరులతో సమావేశమయ్యారు. ప్రస్తుతం నిర్మాణ పనులు 97% వరకు పూర్తి అయినట్లు తెలిపారు. జులై 5, 8 లేదా ఆగస్టు 17, 19 తేదీలలో ఏదో ఒక రోజున భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించే అవకాశాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎర్త్ రన్‌వే పనులు 100%తో పాటు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ పనులు కూడా 95% వరకు పూర్తయ్యాయని వెల్లడించారు. విమానాశ్రయానికి అనుసంధానంగా ఉన్న రహదారుల అభివృద్ధి పనులు త్వరలో పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో కొత్తగా మరో ఆరు విమానాశ్రయాల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ప్రస్తుతం విశాఖపట్నం నుంచి ఏడు ప్రాధాన్య రహదారుల అభివృద్ధి పనులు పురోగతిలో ఉండగా ఆనందపురం కూడలి వద్ద ఎలివేటెడ్ రోడ్ డీపీఆర్ తయారీ జరుగుతోందని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు.

ఎర్రబస్సు రాని ప్రాంతానికి ఎయిర్‌పోర్టు ఎందుకని మాజీ సీఎం జగన్ విమానాశ్రయంపై చెప్పింది ఒకటి, చేసింది మరొకటిగా ఉందని బీసీ జనార్దన్‌రెడ్డి విమర్శించారు. ఎర్రబస్సు కూడా రాని ప్రాంతానికి ఎయిర్ బస్సు సౌకర్యం ఎందుకని అప్పట్లో వైఎస్సార్?సీపీ నేతలు ప్రశ్నించారని గుర్తు



చేశారు. ఇప్పుడు అదే ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని తమ ప్రభుత్వమే ప్రారంభించిందన్నట్లు మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్?తో పాటు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు లోకం నాగమాధవి, అదితి గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం : ఈ ఏడాది జనవరిలో భోగాపురం విమానాశ్రయం కార్యకలాపాల సంసిద్ధత దిశగా అడుగులు వేస్తూ, వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్?లో సరికొత్త గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయ అభివృద్ధిలో ఇది కీలక మైలురాయిని సూచిస్తుంది. ఏదైమైనా భోగాపురం విమానాశ్రయం పూర్తైతే ఆంధ్రప్రదేశ్?లో ఉన్న పర్యాటక సామర్థ్యాన్ని వెలికి తీస్తుంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో కూడిన ఈ ప్రాజెక్ట్ ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడంతో పాటు పెట్టుబడులను కూడా ఆకర్షిస్తుంది. ఈ ప్రాంతాన్ని ప్రపంచ విమానయాన, వాణిజ్య పటంలో సుస్థిరంగా నిలుపుతుంది.

# ఆ ఐదుగురు హిట్ లిస్టే...

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టంగా చెప్పేశారు. తరచూ వివాదాల్లో ఇరుక్కునే ఎమ్మెల్యేలు వన్ టైమ్ ఎమ్మెల్యేలుగానే మిగిలిపోతారని చెప్పారు. అంటే ఎమ్మెల్యేలకు స్పష్టంగా చెప్పేశారు. ఏమాత్రం వివాదాల్లో ఇరుక్కున్నా తాను టిక్కెట్ ఇచ్చేది లేదని ఆయన చెప్పకనే చెప్పారు. ఇప్పటికిప్పుడు చర్యలు ఉండకపోవచ్చు. కానీ భవిష్యత్ లో మాత్రం వారికి టిక్కెట్ ఇచ్చే విషయంలో ఈ వివాదాలన్నీ కౌంట్ అవుతాయని చంద్రబాబు ఎమ్మెల్యేలకు చెప్పకనే చెప్పేశారు. ఎన్ని సార్లు చెప్పినప్పటికీ వారు చెవికెక్కించుకోకపోవడంతో పాటు ఇంకా ఎమ్మెల్యేలు రెచ్చిపోతుండటంతో చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారంటున్నారు. ఇటీవల టీడీపీకి చెందిన ఎమ్మెల్యేలు వరస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. అనేక మంది అనవసర విషయాల్లో జోక్యం చేసుకుని పార్టీకి, ప్రభుత్వానికి ఇబ్బంది కలిగిస్తున్నారు. ఇప్పటి వరకూ చాలా మంది ఎమ్మెల్యేలు గీత దాటినట్లు చంద్రబాబుకు స్పష్టంగా అర్థమయింది. వారికి షోకాజ్ నోటీసులు ఇచ్చి వివరణ అయితే తీసుకున్నారు కానీ, సస్పెండ్ చేయలేదు. సస్పెండ్ చేయకపోనంత మాత్రాన చేతకాని తనం అని చూస్తూ ఊరుకోవద్దని అన్నారు. గీత దాటితే ఖచ్చితంగా సస్పెండ్ చేస్తామని చెప్పారు. అలాగే వైఖరి కొనసాగితే సింగిల్ టైమ్ ఎమ్మెల్యేగా మిగిలిపోతారని హింట్ ఇచ్చారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అబ్దుల్ నజీర్, నరసరావు పేట ఎమ్మెల్యే అరవింద బాబు, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం లుమాత్రం ట్రబుల్ లో ఉన్నట్లేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వెను వెంటనే వీరిపై చర్యలు తీసుకోకపోయినప్పటికీ వచ్చే ఎన్నికల్లో వీరి స్థానంలో కొత్త నేతలకు అవకాశం ఇచ్చేందుకు చంద్రబాబు సిద్ధమయినట్లు తెలిసింది. ఎవరు తోక జాడించినా.. ఇప్పటికిప్పుడు వచ్చే ప్రమాదం లేదు కానీ, వచ్చే ఎన్నికల్లో మాత్రం టిక్కెట్ లభించదన్నది స్పష్టంగా చంద్రబాబు చెప్పినట్లయింది. ఇప్పటికైనా ఎమ్మెల్యేల్లో మార్పు వస్తుందా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

**కాఫీ కబుర్లతో ఆకట్టుకుంటున్నలోకేష్**

కాఫీ కబుర్లు' పేరుతో టిడిపి నిర్వహిస్తున్న కార్యక్రమాలకు మంచి స్పందన లభిస్తోంది. టిడిపి కేంద్ర కార్యాలయంలో గత కొన్ని రోజులుగా పార్టీ క్షేత్రస్థాయి కార్యకర్తలకు, అదే విధంగా క్లస్టర్ ఇన్చార్జిలకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి.. ప్రత్యర్థుల పై ఏ విధంగా పై చేయి సాధించాలి... అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లే విషయంపై తర్ఫీదు ఇస్తున్నారు. చంద్రబాబు సహా మంత్రి లోకేష్ తీసుకువస్తున్న పెట్టుబడులు, కల్పిస్తున్న ఉపాధి, ఉద్యోగ అవకాశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లే అంశాలపై ఏ విధంగా ప్రచారం చేయాలని అంశాలను వారికి వివరిస్తున్నారు. తద్వారా వచ్చే ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీని గెలుపు గుర్రం ఎక్కించడమే లక్ష్యంగా ఈ శిక్షణ జరుగుతోంది. దీనిలో భాగంగా 'కాఫీ కబుర్లు' అనే పేరుతో వినూత్న కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నారు.. దీనిని ప్రధానంగా ముఖ్యమంత్రి, పార్టీ అధినేత చంద్రబాబు, అదేవిధంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్నారు. గడిచిన వారం రోజుల్లో నారా లోకేష్ రెండుసార్లు పార్టీ కార్యాలయానికి వచ్చారు. చంద్రబాబు సైతం రెండుసార్లు పార్టీ ఆఫీస్ కి వచ్చారు. ఈ సందర్భంగా 'కాఫీ కబుర్లు' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో కార్యకర్తల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలు, పార్టీలో నాయకులకు -కార్యకర్తలకు మధ్య ఉన్న రిలేషన్ అడిగి తెలుసుకుంటున్నారు. ఏవిధంగా ముందుకు సాగాలి. ఉన్నత స్థాయి ప్రజల నుంచి క్షేత్రస్థాయిలో సాధారణ ప్రజల వరకు పార్టీని ఏ విధంగా ముందుకు నడిపించాలనే అంశంపై వారు చర్చిస్తున్నారు. ఈ కార్యక్రమంలో చిత్రమైన విషయం ఏమిటంటే అందరితోపాటు కూర్చుని కాఫీ తాగుతూ వారితో ముచ్చటించడం. ఎవరు ఏం చెప్పినా వినే అవకాశం ఇవ్వడం... ప్రధానంగా కార్యకర్తలను ఆకర్షిస్తోంది. ఈ క్రమంలో వ్యక్తిగత అంశాలకు కూడా ప్రాధాన్య ఇస్తున్నారు. కొంతమంది కార్యకర్తలు తమ కుటుంబాలకు సంబంధించిన అంశాలను కూడా ప్రస్తావిస్తుంటే ఓపికగా వింటున్నారు. పార్టీ పరంగా అయితే వారు చెప్పింది వింటూనే మరికొన్ని సలహాలు సూచనలు ఇస్తున్నారు. మొత్తంగా 'కాఫీ కబుర్లు' కార్యక్రమం టిడిపిలో ఒక ఆసక్తికర పరిణామంగా మారింది. క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమం పట్ల ఆసక్తి నెలకొంది. ఈ తరహా కార్యక్రమం నిర్వహించడం టిడిపికి ఇదే తొలిసారి. గతంలో బిజెపి 'చాయ్ పే చర్చా' వంటి కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే.

## ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిది

-మొదటిపేజీ తరువాయి

కలెక్టర్, ఎమ్మెల్యేలు సీఎంకు వివరించారు. ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిదని చెప్పిన సీఎం దాన్ని సద్వినియోగం చేసుకునే బాధ్యత ప్రజలదని స్పష్టం చేశారు. రాయలసీమను ప్రపంచానికే హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నట్లు ప్రకటించారు.

అనంతపురంలో జిల్లాలో భూగర్భ జలాలను 11.25 మీటర్లకు తీసుకొచ్చామని సీఎం చంద్రబాబు తెలిపారు. నీటిఎద్దటి లేకుండా చేసేందుకు అండగా ఉంటామన్నారు. రాయలసీమలో సాగునీటి కోసం కొట్లాటలు ఉండేవని గుర్తు చేశారు. అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు బాగా పెరిగాయన్నారు. భూగర్భ జలాలు పెరిగితే కరెంట్ ఖర్చులు కూడా తగ్గుతాయన్నారు.

వేల టీఎంసీలు వృథాగా సముద్రంలోకి

"శ్రీశైలం, మల్యాలలో పంపులు పెట్టి నీరు తెస్తున్నాం. యాడికి మండలాన్ని పూర్తిగా సస్యశ్యామలం చేసే బాధ్యత మాది. ఈ ఏడాది 70 టీఎంసీల నీటిని అనంతపురం జిల్లాకు తీసుకువచ్చాం. నీరు సమృద్ధిగా ఉంటేనే రాయలసీమ రతనాలసీమగా మారుతుంది. దేశంలోనే ఎక్కువ పళ్లు, కూరగాయలు పండే జిల్లాగా అనంతపురాన్ని మారుస్తాం. గోదావరి, కృష్ణా నుంచి వేల టీఎంసీలు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. గంగా నుంచి కావేరి వరకు నదుల అనుసంధానం జరగాలి. ఈ 21 నెలల్లో పోలవరం డయాఫ్రం వాల్ కొత్తది కట్టాం" అని చంద్రబాబు తెలిపారు.

గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి

"వర్షపు నీటి విలువ రాయలసీమ రైతులకు బాగా తెలుసు. గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం. ఎన్టీఆర్ జలసిరి, నీరు-మీరు, నీరు ప్రగతి తీసుకువచ్చాం. మైక్రో ఇరిగేషన్‌లో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నాం. రాయలసీమలో 63 శాతం పంటలను మైక్రో ఇరిగేషన్ కిందికి తీసుకొచ్చాం. మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ వల్ల రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌గా తయారైంది. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తి చేస్తాం. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళ సంతరించుకున్నాయి. నీటిని నిల్వ చేసుకుంటే చాలు అదే సంపద సృష్టిస్తుంది" అని చంద్రబాబు అన్నారు. "నీటిబొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలి. భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలి. గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం. ఎన్టీఆర్ జలసిరి, నీరు-మీరు, నీరు-ప్రగతి తీసుకువచ్చాం. పరిగెత్తే నీటిని నడిపించాలి, నడిచే నీటిని పంటలకు మళ్లించాలి. రాయలసీమలోని 20 వేల చెరువులు పూర్తిగా నింపాం. భూగర్భ జలాలు పెంచాం, ఇంకా పెంచేందుకు చర్యలు. ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిది. గోదావరి, కృష్ణా నుంచి వేల టీఎంసీలు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళ సంతరించుకున్నాయి. నీళ్లు నిల్వ ఉంచుకుంటే చాలు, అవే సంపద సృష్టిస్తాయి."

జగన్‌కు పిచ్చి ముదిరింది : నదుల అనుసంధానంతో ఏపీకి నీటి భద్రత కల్పిస్తామన్న సీఎం సాగునీటి చెరువులు, కాలువలను పునరుద్ధరించే విషయంలో రాజీ పడొద్దని అధికారులకు తేల్చిచెప్పారు. ఇదే సమయంలో అమరావతి విషయంలో వైఎస్సార్సీపీ తీరును తూర్పారబట్టిన చంద్రబాబు, జగన్‌కు పిచ్చి ముదిరిందని ఎద్దేవా చేశారు. మావిగన్ అంటూ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని వైఎస్సార్సీపీపై సీఎం చంద్రబాబు విరుచుకుపడ్డారు. వారికి మావిగన్ పిచ్చి ముదిరిందని మండిపడ్డారు. "రాష్ట్రంపై పగబట్టారు ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అమరావతి దేవతల రాజధాని పేరు పలికితే పుణ్యం వస్తుంది. అమరావతి పేరు పలకడం ఇష్టం లేకపోతే ఇంట్లోనే ఉండండి. రాష్ట్రానికి ఒకే రాజధాని అది అమరావతి" అని సీఎం స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏపీకి రూ.21 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్న చంద్రబాబు, అమరావతి, విశాఖ, తిరుపతి మెగా సిటీలుగా అభివృద్ధి చెందుతాయని చెప్పారు.

## ఏపీకి అదనంగా చేరిన 1.90 లక్షల డోసుల హెచ్‌పీవీ టీకా

-మొదటిపేజీ తరువాయి

డోసుల వ్యాక్సిన్ ను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పంపించినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారం ఓ పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఈ వ్యాక్సిన్ ను సదరు జిల్లాల్లోని బాలికల సంఖ్యకు అనుగుణంగా పంపించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. వచ్చే మే నెల వరకు బాలికలకు నిరాటకంగా వ్యాక్సిన్ పంపిణీ జరుగుతుంది. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగిసినందున వ్యాక్సిన్ పంపిణీలో మరింత వేగం పెరుగుతుంది. గ్రామ/వార్డు సచివాలయాల్లో రికార్డుల ఆధారంగా 14 ఏళ్లు పూర్తి చేసుకుని 15 ఏళ్లు దాటని బాలికలు రాష్ట్ర వ్యాప్తంగా 3.45 లక్షల మంది ఉన్నారు. వీరిలో సోమవారం మధ్యాహ్నం వరకు 1,14,512 (33.19%) మంది బాలికలకు వ్యాక్సిన్ ఇచ్చారు. అత్యధికంగా కర్నూలు జిల్లా--6,785, నెల్లూరు జిల్లాలో 6,726, వైఎస్సార్--6,725, అనంతపురం జిల్లాలో 6,655 మంది బాలికలకు చొప్పున వ్యాక్సిన్ పంపిణీ జరిగింది తక్కువగా పోలవరం జిల్లా--669, అల్లూరి సీతారామరాజు--1,063, శ్రీ సత్యసాయి--2,769, అనకాపల్లి జిల్లాలో 2,959 మందికి చొప్పున వ్యాక్సిన్ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికీ వాక్సిన్ పంపిణీ నిరాటకంగా కొనసాగుతోంది. రాష్ట్రంలో కోల్డ్ చైన్ (వ్యాక్సిన్ భద్రపరిచే) సౌకర్యం ఉన్నట్లు గుర్తించిన ప్రాథమిక ఆరోగ్య, పట్టణ ఆరోగ్య కేంద్రా(1,645)ల్లో వ్యాక్సిన్ అందిస్తున్నారు. టీకా ఇచ్చిన అనంతరం బాలికలను 30 నిమిషాలపాటు అక్కడే ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటివరకు ఎటువంటి రియాక్షన్ కేసెస్ నమోదు కాలేదని అధికారులు తెలిపారు. కేంద్ర మార్గదర్శకాలు అనుసరించి బాలికలకు వ్యాక్సిన్ పంపిణీ చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందంజలో ఉంది. గర్భాశయ ముఖ క్యాన్సర్ను నివారించడంలో హెచ్?పీవ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తోంది ఈ హెచ్పీవీ టీకా సురక్షితమైనది. ప్రభావవంతమైంది. రెండు విడతలుగా కలిపి రాష్ట్రానికి కేంద్రం నుంచి 3,81,780 డోసుల టీకా వచ్చింది. మరోవైపు..కేంద్రానుంచి వచ్చిన ఆదేశాల మేరకు తొలి విడతలో వచ్చిన వాక్సిన్ లో 500 డోసులను యానాంకు పంపించారు.

## విద్యార్థులు యువ శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశసేవలో భాగం కావాలి

-మొదటిపేజీ తరువాయి

అనంతరం బంగారు పతకాలు సాధించిన 31 మంది విద్యార్థులకు బంగారు పతకాలను గవర్నర్ చేతుల మీదుగా పట్టాలతో పాటుగా అందించారు. ఈ స్నాతకోత్సవంలో 75 మందికి పీహెచ్?డీ పట్టాలను ప్రదానం చేశారు. మొత్తం 130 కళాశాలకు పైగా 40,782 మందికి అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టాలను అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. అదే విధంగా వారి తల్లిదండ్రుల కలలను విద్యార్థులు సాకారం చేసే దిశగా అడుగులు వేయాలని ఈ సందర్భంగా సూచించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఎన్నో అభివృద్ధి, సంక్షేమ అవకాశాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని ఆయన అన్నారు. నేటి విద్యార్థులంతా ఇవాళ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన టేస్సి థామస్?ను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. అనంతపురం నగరం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. అందుకు అనుగుణంగా ఇంజినీరింగ్ ఔత్సాహికులు తమలోని నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకుని ఉద్యోగ అవకాశాలను ఏర్పరచుకోవాలని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో మీరే పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులుగా వృద్ధి చెంది మన దేశానికి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆకాంక్షించారు. విద్యలో మీరు (విద్యార్థులు) చూపించిన ప్రతిభకు ఈ స్నాతకోత్సవం వేదికగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. అదే విధంగా ఉపాధ్యాయులు, మిత్రులు, తల్లిదండ్రుల ద్వారా వారి వద్దనున్న విద్యను నిరంతరం నేర్చుకుంటూనే ఉండాలని గవర్నర్ వివరించారు. విద్యార్థులకు తమ చదువులకు కావాల్సిన ప్రోత్సాహం ఉపాధ్యాయులు, తమ తల్లిదండ్రులు, మిత్రుల ద్వారా లభించినప్పుడే వారు రెట్టింపు విశ్వాసంతో వారి లక్ష్యసాధనకు కృషి చేస్తారని ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. విద్యార్థి విజయంలో వీరు పోషించే పాత్ర మరవలేనిదిగా ఆయన భావించారు. ఈ సందర్భంగా వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. విద్యలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్?ను ప్రదానం చేసిన గవర్నర్, విద్యార్థులందరికీ అభినందనలను తెలియజేశారు.

## తిమ్మాపురం గ్రామంలో ఘనంగా బీజేపీ ఆవిర్భావం వేడుకలు



**బనగానపల్లె( మహానంది) ప్రజాజ్యోతి ప్రతినిది ఎప్రిల్ = 6** బీజేపీ అధికారంలో ఉంటే భారతదేశం సుభిక్షంగా ఉంటుందని బీజేపీ మండల అధ్యక్షుడు కేఈ కిరణ్ కుమార్ గౌడ్ తెలిపారు. మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో బీజేపీ పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బీజేపీ జెండాను ఆవిష్కరించారు. భారతదేశంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం బీజేపీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామి దేశంగా ప్రగతి పథంలో ముందుకు తీసుకెళుతుంది అన్నారు. వికసిత్ భారత్, సుపరిపాలన లక్ష్యంగా నేడు దేశంలో పరిపాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు,టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఎర్రగుంట్ల బాబు, మాజీ ఎంపీపీ దొంత సుబ్రహ్మణ్యం,జనసేన నాయకులు చక్రపాణి,జంగం మహేశ్వరయ్య,దుర్గాప్రసాద్, బిజెపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కార దిశగా సిరిపురం తెజేశ్వరరావు.



**ప్రజాజ్యోతిరిపోర్టర్ :-యం.నరేష్. పాతపట్నం** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివియన్ మాధవ్ ఆదేశాల మేరకు, శ్రీకాకుళం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వర రావు ఆధ్వర్యంలో జనతా వారధి కార్యక్రమం. శ్రీకాకుళం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రజా సమస్యలను స్వీకరించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం మాట్లాడుతూ జిల్లాలోని సమస్యలను,ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులకు తెలియజేసి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తుందని తెలిపారు.అలాగే జిల్లా లో బీజేపీ నాయకుల సమస్యలే కాకుండా ప్రజా సమస్యలు అన్నిటిని బీజేపీ జనతా వారధి జిల్లా కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పనిచేస్తారు అని అన్నారు. ముఖ్యంగా ఈరోజు మా రాష్ట్ర పార్టీ సూచన మేరకు శ్రీకాకుళం జిల్లాలో సీనియర్ సిటిజెన్ ల సమస్యల పరిష్కరానికి మరియుపీఎంఆయుష్మాన్ వయో వందనం పథకంనకు కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకం క్రింద 70 సంవత్సరాల పై బడిన వృద్ధు లందరకి ఆయుష్మాన్ వయో వందన కార్డు అందించడానికి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బైరి అప్పారావు గారు,జిల్లా ఉపాధ్య క్షులు వేల్పుల గోవింద్ ,జనతావారధి కో కన్వినర్ ఎర్రగుంట్ల జగన్మోహన్ ,జిల్లా యువ మోర్చ అధ్యక్షులు ధన్నాన మదన్ ,పూర్వ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు గోలివి కరుణాకర్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు నాగరాజు ,ఆమదాలవలస రూరల్ మండల అధ్యక్షుడు బెండి ప్రసాద్ పాతపట్నం మండల ప్రధాన కార్యదర్శి బడియాల బాబురావు, పాల్గున్నారు.

## బద్వేల్ లో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బద్వేల్ పట్టణంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో హైస్కూల్ వద్ద పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప జిల్లా బిజెపి అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ఆవిర్భావం నుంచి దేశ అభివృద్ధి దిశగా అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని పేర్కొన్నారు.మూడుసార్లు కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసి, పారదర్శక పాలన అందిస్తున్న బీజేపీపై ప్రజలకు విశ్వాసం మరింత పెరిగిందన్నారు. పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కె.వి లక్ష్మీనారాయణ రెడ్డి, బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ కొలిశెట్టి పవన్ కుమార్, బిజెపి జిల్లా సెక్రటరీ రమణయ్య, కిసాన్ మోర్చా జిల్లా ప్రెసిడెంట్ అశోక్ కుమార్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, బిజెపి జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు, నాయకులు బీరం సుబ్బారెడ్డి రేనాటి రామయ్య ఎన్ వి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి తనవంతు పాటుపడిన సర్పంచ్ తనయుడు నాగప్ప నాయుడు కు ధన్యవాదాలు...

ఎమ్మార్పీఎస్ నాయకులు..ఇటీగాల్ వీరేష్ ...కే గోవర్ధన్..



**హోళగుంద, ఏప్రిల్ 06, ప్రజా జ్యోతి న్యూస్-** కోగిలతోట గ్రామ సర్పంచ్ గా గురుపాదమ్మ తనయుడు నాగప్ప నాయుడు ఐదు సంవత్సరాలు పదవికాలం పూర్తి చేసుకున్న సందర్భంగా కోగిలతోట గ్రామాన్ని తమ శక్తి మేరకు అభివృద్ధి పథంలో నడిపించినందుకు. ఈ ఐదు సంవత్సర కాలంలో ప్రతి ఒక్కరితో సోదర భావంతో... అంకితభావంతో... పనిచేసి గ్రామ అభివృద్ధికి తనవంతు పాటుపడిన గ్రామ సర్పంచ్ తనయుడు నాగప్ప నాయుడు కు ఎమ్మార్పీఎస్ నాయకులు కోగిలతోట ఇటిగాల్ వీరేష్, కే గోవర్ధన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అమరావతికి చట్టబద్ధతతో మిన్నంటిన సంబరాలు

### ఎటపాక మండలం వ్యాప్తంగా రంగుల హోలీ.. ఆనందాల కేళీ!
### ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పిలుపుతో కదిలిన తెలుగు మహిళలు
### మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపిన నేతలు

**ఎటపాక, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించిన శుభతరుణాన్ని పురస్కరించుకుని ఎటపాక మండలం వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ కమిటీ ఛైర్‌పర్సన్ మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు మండల పరిధిలోని గుండాల గ్రామంలో సోమవారం “ఇంటింటా అమరావతి సంబరాలు” అత్యంత వైభవంగా నిర్వహించారు. మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు టేకుమల్ల రూపలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామ వీధుల్లో రంగురంగుల ముగ్గులు వేశారు. అమరావతికి మద్దతుగా నినాదాలు చేస్తూ ఒకరికొకరు రంగులు పూసుకుని హోలీ ఆడుతూ ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టేకుమల్ల రూపలక్ష్మి మాట్లాడుతూ ఐదు కోట్ల తెలుగు ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. రాజధాని కోసం భూములిచ్చిన




రైతుల త్యాగం వృథా కాలేదని, ఇకపై అమరావతిని ఎవరూ మార్చలేనంతగా చట్టబద్ధత లభించడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు.రాజధాని అభివృద్ధికి సహకరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు నియోజకవర్గం మరియు మండల ప్రజల తరఫున ప్రత్యేక




కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా అమరావతి వర్ధిల్లాలని, అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా నేతలు ఎం. ప్రభావతి, దేవి, జి. ప్రభావతి, పి. సుహాసిని, ఎం. నాగమ్మ, పి. భవాని, టి. నాగమణి, పి. తిరుపతితో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోవెలకుంట్లలో ఘనంగా బీజేపీ ఆవిర్భావం వేడుకలు

**బనగానపల్లె (కోవెలకుంట్ల) ప్రజాజ్యోతి ప్రతినిది ఎప్రిల్ =6** బనగానపల్లె నియోజకవర్గంలోని కోవెలకుంట్ల మండలం బీజేపీ మండల అధ్యక్షుడు లోకేశ్వర్ రెడ్డి అధ్వర్యంలో ఎర్పాటు చేసిన బీజేపీ జెండాను ఎగరవేసి ఘనంగా వేడుకలు జరుపుకుంన్నారు అనంతరం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు రాష్ట్ర అధ్యక్షులు పీవీన్ మాధవ్ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు గారి సూచన మేరకు ఈరోజు మనం గర్వంగా జరుపుకోవలసిన రోజు అదే మన పార్టీ ఆవిర్భావ దినోత్సవం 1980 ఏప్రిల్ 6న స్థాపించబడిన మన పార్టీ దేశసేవను ధ్యేయంగా పెట్టుకుని ముందుకు సాగుతూ ఉన్నది పార్టీకి ప్రేరణ నిలిచిన మహానుభావులు అయిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ మరియు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అటల్ బిహారీ ఎల్కే అద్వానీ వీళ్ళందరూ పార్టీకి మూల స్తంభాలు ఇప్పుడు మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి



నాయకత్వంలో నేతృత్వంలో ప్రపంచంలోనే బారతదేశం అగ్రగామి దేశంగా ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లుతుంది అన్నారు వికసిత్ బారత్ సుపరిపాలన లక్ష్యంగా నేడు దేశంలో పరిపాలన కొనసాగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అబిమానులు పాల్గోన్నారు

## కాబోయే నూతన వదూవరులను ఆశీర్వదించిన కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె ప్రజాజ్యోతి ప్రతినిది ఎప్రిల్ = 6** బనగానపల్లె నియోజకవర్గంలోని మాజీ ఏమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హైదరాబాద్ కొత్వాల్ గూడ లోని ఆనంద కన్వెన్షన్ హాల్ నందు సోమవారం నిర్వహించిన హైదరాబాద్ కు చెందిన సురేష్ రెడ్డి గారి కుమారుడు నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

# లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ముహూర్తం ఖరారు

**బనగానపల్లె (కొలిమిగుండ్ల) ప్రజాజ్యోతి ప్రతినిది ఎప్రిల్ =6** కొలిమిగుండ్ల కొండపై వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఆదివారం లగ్నపత్రిక రాశి ముహూర్తం ఖరారు చేశారు. స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో గౌరవనీయులైన శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు వారి ఆధ్వర్యంలో జరగబడును ఎండోమెంట్ రంబ వీరయ్య ఆధ్వర్యంలో గ్రామ పెద్దల మరియు కమిటీ మెంబర్ల సమక్షంలో వేద పండితులు ఆలూరి రాఘవేంద్ర ప్రసాద్ బ్రహ్మోత్సవాల లగ్నపత్రికను ఎండోమెంట్ రబ్బ వీరయ్య అందజేశారు. అంకురార్పణతో ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలు

ఈనెల
29-4-2026 న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం
30-4-2026 న సింహవాహనం,
01-5-2026 న శేష వాహనం, 02-6-2026న హనుమానువాహనం



03-6-2026 న గరుడవాహనం,
04-6-2026న గజవాహనం,
05-6-2026 న రథోత్సవం,
06-6-2026 న అశ్వవాహనం,
07-6-2026న హంసవాహనం
09-6-2026న చిలకవాహనం

పదహారునాళ్ల పండుగతో ముగుస్తాయని వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ రంభ వీరయ్య, గ్రామ పెద్దలు కమిటీ మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## డామేజి అయిన పైపులైను మరమ్మతులు



**కోవెలకుంట్ల ప్రజాజ్యోతి ఎప్రిల్ = 6** కోవెలకుంట్లలోని జమ్మలమడుగు టర్నింగ్ వద్ద కొత్త డ్రైన్ కోసం పనిచేస్తుండగా పైప్లైన్ డామేజ్ అయినది కావున సోమవారం రిపేర్ చేసి,సూ౦= సినిమా హాల్ సందు పెట్రోల్ బంక్ వరకు రోడ్డు ఇరువైపులా ఉన్న సందులకు మరియు చాకలి డొంకు వంటి ఏరియాలకు నీటిని వదలడం జరిగింది. కావున ప్రజలు సహకరించినందుకు ధన్యవాదము తెలిసిన గ్రామ పంచాయతీ కోవెలకుంట్ల.

# నీటి భద్రత సాగు నీటి సంరక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.** పాతపట్నం నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెరువులను పరిరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రతను అందించవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో గల ఎర్ర చెరువు వద్ద ప్రభుత్వ ఆదేశాలతో జల వనరుల శాఖ వద్ద నిర్వహించిన “ నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత



కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు నీటి భద్రత, రైతుల కొరకు చేపట్టిన ఈ బృహత్తర యజ్ఞంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమం ద్వారా చెరువులు పునరుద్ధరణ పనులు, పూడికతీత పనులుతో చెరువులను సంరక్షించడంతో పాటు రైతులను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకొని క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో సమన్వయం చేసి సమస్యలను పరిష్కరించవచ్చు అని, ప్రజలందరూ ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములై నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి రావాడ వెంకటరామన్ ,మండల అధికారులు,మండల నాయకులు, కార్యకర్తలు, నీటి సంఘాల నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

## హోళగుందకు చేరిన తుంగభద్ర జలాలు....అన్నదాతల హర్షాతిరేకాలు....!



**హోళగుంద, ఏప్రిల్ 06, ప్రజా జ్యోతి న్యూస్ -** తుంగభద్ర దిగువ ప్రధాన కాలువ ఎల్ ఎల్ సి ద్వారా విడుదలైన నీరు సోమవారం హోళగుందకు చేరుకోవడంతో రైతులు, స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎల్ ఎల్ సి కాలువ వద్ద గంగమ్మ పూజ నిర్వహించి,హారతి ఇచ్చారు. వేసవికాలంలో ఎండలు మండుతున్న వేళ కాలువకు నీరు రావడంతో సాగు, త్రాగునీటి ఇబ్బందులు తొలగుతాయని మండల ప్రజలు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో సుడిగాలి పర్యటనలు,

**బనగానపల్లె( నంద్యాల) ప్రజాజ్యోతి ప్రతినిది ఎప్రిల్ 6** నంద్యాల పార్లమెంట్ పరిధిలోని నందికొట్కూరు, పాణ్యం నియోజకవర్గాలలోని జూపాడుబంగ్లా, కొత్తపల్లి, కల్లూరు, పాములపాడు మండలాలలో ఎంపీ నిధులతో చేపట్టిన సిమెంట్ రోడ్లు, మినరల్ వాటర్ ఫ్లాంట్ల ప్రారంభోత్సవంలు, శంఖుస్థాపణలు, కల్లూరు మండలంలో పేద ముస్లిం రెండు వేల మంది మహిళలకు చీరెలు పంపిణీ, రాయలసీమలోని జాతరలలో ప్రముఖమైన తర్తూరు శ్రీ రంగనాథస్వామి తిరునాళ్లలో పాల్గొని స్వామి వార్ల దర్శనం, తర్తూరు గ్రామంలో సిమెంట్ రోడ్డు ప్రారంభం సోమవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి విస్తృతంగా, సుడిగాలి పర్యటన చేశారు.జూపాడుబంగ్లా మండలం తర్తూరు గ్రామంలో వంక నుంచి పాత రంగస్వామి వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం, బైరెడ్డి బిల్డింగ్ లలో రెండు సిమెంట్ రోడ్లుల నిర్మాణాలకు ఎన్ ఆర్ జి ఎస్ నిధులు రూ. 55 లక్షలతో ఖర్చు చేసి పూర్తి చేయడంతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. పాఠశాల కు వెళ్లి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్కూల్ భవనం శిధిలావస్థాకు చేరుకుందని చెప్పడంతో అక్కడి నుంచే నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి కి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఫోన్ చేసి తర్తూరు స్కూల్ సమస్య పరిష్కారం చేయాలన్నారు. గ్రామం లోని రెండు అంగన్వాడీ కేంద్రాలకు నూతన భవనాలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. తర్తూరు శ్రీ రంగనాథ్ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ శర్మ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామి వారికి అర్చన, విశేష పూజలు చేయించి ఆలయ మర్యాదలతో తీర్థ ప్రసాదం అందించి శాలువతో సన్మానం చేసి ఆశీర్వచనం చేశారు.





తర్తూరు టీడీపీ నాయకులు పి. నాగిరెడ్డి, శివ కృష్ణారెడ్డి, హనుమంతరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు, బంగారు వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, రఘురామిరెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు. జూపాడుబంగ్లా మండలం భాస్కాపురం గ్రామంలోని బి సి కాలనీలో రూ. 25 లక్షలు, ఎస్సీ కాలనీలో రూ. 25 లక్షలు మొత్తం రూ. 50 లక్షల ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో అంతర్గత సిమెంట్ రోడ్లు నిర్మాణం పూర్తి చేసి సోమవారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు గోవింద్ యాదవ్, మాధవి, పరమేష్, నరసింహ, శివమ్మ, అనిల్, శ్రీరాములు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఘన స్వాగతం పలికారు.పాములపాడు మండలం వాడాల గ్రామంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ నిధులు రూ. 5 లక్షలతో నిర్మాణం పూర్తి చేసిన మినరల్ వాటర్ ఫ్లాంట్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ టీడీపీ నాయకులు ప్రతాప్ రెడ్డి స్వామిరెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, వెంకటరెడ్డి, వెంకటరామిరెడ్డి తదితరులు మా వాడాల గ్రామ రైతుల కోసం కేసీ కానాల్ కు వంతెనలు నిర్మాణం చేయాలని, తెలుగుగంగ ఆధునీకరణలో భాగంగా మూడు తూములు తెగిపోవడం వల్ల అవతల ఆయకట్టు పొలాలకు నీరులేక ఇబ్బంది పడుతున్నామని వాటిని ఏర్పాటు చేయించాలని, వికలాంగుల సమస్యలు కూడా పరిష్కరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దృష్టికి తెచ్చారు. మీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.కొత్తపల్లి మండలం నల్లమల అరణ్యంలోని పెద్ద గుమ్మాడాపురం గ్రామంలో ఉన్న బి సి కాలనీ ప్రజల విన్నపం మేరకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ నిధులు రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ఫ్లాంట్ ను సోమవారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. అటవీ సమీపంలో ఉన్న ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకే ఎంపీ నిధులతో మినరల్ వాటర్ ఫ్లాంట్ మంజూరు చేశామని, ప్రజల ఆరోగ్యం చాలా ముఖ్యమని, మీ వినతులు పరిష్కరిస్తానని ప్రజల నుంచి అర్జీలు తీసుకొని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గ్రామ నాయకులు నాగశేషన్న యాదవ్, గంగన్న, మండలం టీడీపీ నాయకులు శ్రీనాథ్ రెడ్డి, శివారెడ్డి, చిన్న పుల్లారెడ్డి, రఘురామిరెడ్డి, కాంట్రాక్టర్ జగన్ రెడ్డి తదితరులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి ఘన స్వాగతం పలికి గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

# వైకుంఠం జ్యోతి మాట..... అభివృద్ధి బాట

## ప్రారంభమైన హోళగుండ - దనాపురం రోడ్డు పనులు..!

## టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి కృషితో మారుతున్న నియోజకవర్గ రూపురేఖలు

## కృతజ్ఞతలు తెలుపుతున్న మండల ప్రజలు

**హోళగుంద,ఏప్రిల్ 06, ప్రజా జ్యోతి న్యూస్ -** హోళగుంద మండల ప్రజల చిరకాల కల అయిన హోళగుంద నుండి దనాపురం వరకు రోడ్డు పనులు ప్రారంభం కావడంతో టిడిపి - జనసేన - బిజెపి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సోమవారం రోడ్డు పనులను పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా ఈ రోడ్డు సరిగా లేక ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు వర్ణనాతీతమని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రోడ్డు పనులు ప్రారంభం కాక ప్రజలు తీవ ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు.ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఇంచార్జ్ బాధ్యతలు చేపట్టిన కేవలం ఐదు నెలల కాలంలోనే రోడ్డు పనులు ప్రారంభించడమే కాక,నియోజకవర్గంలో ఊహించని రీతిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఈ క్రమంలో 13 కోట్ల 70 లక్షల రూపాయల నిధులతో హెబ్బటం వరకు రోడ్డు పనులను ప్రారంభించడం హర్షనీయమని వారు కొనియాడారు.కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పాలన సాగుతోందని నాయకులు పేర్కొన్నారు.మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వారు వెల్లడించారు.ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి కృషితో నియోజకవర్గ రూపురేఖలు మారుతున్నాయని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వైకుంఠం జ్యోతి ప్రత్యేక చొరవతో పరిష్కరిస్తున్నారని,నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఆలూరు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల సత్తా చాటి వైకుంఠ జ్యోతి, శివప్రసాద్ లకు కానుకగా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, సింగల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుబాన్,సీనియర్ నాయకులు రాజా పంపన్న గౌడ్,తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి శేషగిరి,తోక వెంకటేష్,ఈరప్ప,బాగోడి రాము, మల్లి, సురేష్,సొసైటి డైరెక్టర్ దుర్గయ్య,రాష్ట్ర మైనార్టీ నాయకులు అదం,బషీర్,సుభాన్,బాబు సాబ్,సలీం, టౌన్ అధ్యక్షులు



అయ్యప్ప,బూత్ కన్వీనర్లు వలి బాషా,తాహెర్,శాలి అమాన్, జనసేన కన్వీనర్ అశోక్, కో కన్వీనర్ వీరేష్,కూటమి పార్టీల ముఖ్య నాయకులు,కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంతకల్లులో ఘనంగా బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం

**గుంతకల్లు ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుంతకల్లు పట్టణ మెయిన్ రోడ్డు స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు జిల్లా ఇన్చార్జి కొలిమి రామాంజనేయులు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ జెండా ఆవిష్కరణ ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు స్థానిక బీజేపీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగినది.ఈ సందర్భంగా నాయకులు కొలిమి రామాంజ నేయులు మాట్లాడుతూ బీజేపీ దేశ సేవకు అంకితభావంతో పనిచేసే పార్టీ అని, సాధారణ కార్యకర్త నుండి దేశ ప్రధాన మంత్రి వరకు ఎదిగే అవకా శాలు కల్పించే గొప్ప ప్రజా స్వామ్య సంస్థ అని పేర్కొ న్నారు. 1980లో స్థాపించ బడిన బీజేపీ, తన సిద్ధాంతా లు మరియు విలువలతో దేశ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని అన్నా రు. కేవలం రెండు పార్లమెంటు స్థానాలతో ప్రారంభమైన బిజెపి పార్టీ ప్రయాణం కార్యక ర్తల కృషితో అంచలంచెలు గా ఎదుగుతూ 303 స్థానాల స్థాయికి ఎదుగుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని, పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు అవకాశాలు కల్పించడం వంటి అనేక రంగాల్లో బీజేపీ ప్రభుత్వం విశేష సేవలు అంది స్తున్నదని తెలిపారు.అలాగే, కార్య కర్తలు పార్టీ సిద్ధాంతాలను ప్రజ ల్లోకి తీసుకెళ్లి, పార్టీ బలోపే తానికి కృషి చేయాలని ప్రతిభ ఉన్న నాయకులను గుర్తించే విష యంలో పార్టీ ఎప్పుడు ముందుం టుందని ఆ దిశగా పార్టీ సంస్థా గతంగా ఎదుగుద లకు ప్రతి ఒక కార్యకర్ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రాబోయే రోజుల్లో కూడా బీజేపీ మరింత బలంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి గుంతకల్లు న్యూ టౌన్ పట్టణ అధ్యక్షులు వాసం రవిబాబు. జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసముద్రం శ్రీదేవి మాజీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు పసుపుల హరిహరనాథ్. నమామి గంగే రాష్ట్ర సభ్యులు కొలిమి శేఖన్న.సీనియర్ నాయ కులు పురంధర్.మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్.సీనియర్ నాయకులు బండారు కృష్ణమూర్తి.గుర్రం సూర్యనారా యణ.దళిత మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఎం. రామాంజనేయులు. మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి.పట్టణ ఉపాధ్య క్షులు చంద్రశేఖర్.కార్యదర్శి నారాయణరెడ్డి. కోదండ రామస్వామి ట్రస్టు సభ్యులు కరణం వెంకటరమణ.త్రిలోక నాథ్.ఏబీవీపీ నాయకులు నాగార్జున. బీజేవై ఎం నాయ కులు జయరాములు.నాగరా జు గోపికృష్ణ. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## 12వ, 14వ డివిజన్లలో పారిశుధ్య పనులపై కమిషనర్ రాకేష్ చంద్ర మార్నింగ్ విజిట్



**కడప ప్రజాజ్యోతి ఏప్రిల్ 06** కడప నగరపాలక సంస్థ కమిషనర్ రాకేష్ చంద్ర మార్నింగ్ విజిట్‌లో భాగంగా నగరంలోని 12వ మరియు 14వ డివిజన్లలో జరుగుతున్న పారిశుధ్య పనులను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో కొనసాగుతున్న శుభ్రత కార్యక్రమాలను సమగ్రంగా పరిశీలించి, పనుల నాణ్యతపై శానిటేషన్ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా స్టామ్ వాటర్ డ్రైనేజ్ పనుల పురోగతిని కూడా కమిషనర్ సమీక్షించారు. ఈ పనులను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కమిషనర్ స్పష్టం చేశారు.

## శుభోదయం లో హామీ మేరకు డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ



**గుంతకల్లు ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి గుంతకల్లు పట్టణంలో నాలుగో వార్డ్ సోనియాగాంధీ కాలనీలో నిర్వహించిన శుభోదయం కార్యక్రమంలో కాలనీ ప్రజలు డ్రైనేజీలు నిర్మించాలని నారాయణ స్వామికి తెలపడంతో, నూతన డ్రైనేజీలు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. గుమ్మనూరు నారాయణస్వామి ఇచ్చిన హామీ మేరకు సోనియాగాంధీ కాలనీలో మున్సిపాలిటీ నిధులనుండి మంజూరైన రూ:7.50 లక్షల నూతన డ్రైనేజీ నిర్మాణానికి సోమవారం టిడిపి వార్డు ఇన్చార్జి నగర డోన్. రవికుమార్, వైకాపా మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనే యులు టిడిపి, వైకాపా నాయకులు కార్యకర్తలతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వార్డు ఇంచార్జ్ రవి కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి ఆదేశాలకు నిత్యం వార్డు ప్రజల సమస్య లు పరిష్కారానికి ముందుం టానని, శుభోదయం కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణస్వామి అన్న కి తెలుపడం తో మున్సిపాలిటీ నిధులు మంజూరు చేసి డ్రైనేజీలు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని, నిధులు మంజూరు చేసినం దుకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నకి, గుమ్మనూరు నారాయణ స్వామి అన్నకి వార్డు తరపున మేము కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని, అభివృద్ధికి బాటలు వేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్న కుటుంబానికి వార్డు తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చింతకుంట శ్రీనివాసులు, తలారి మస్తాన్, జింకల.మంతకల్లు, జింకల ప్రసాద్,సి. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 80 ఫిర్యాదులు

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం**

**ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ.**

**జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ .**



**బనగానపల్లె (నంద్యాల) ప్రజాజ్యోతి ప్రతినిది ఎప్రిల్ =6** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 06-04-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 80 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ఫిర్యాదులలో కొన్ని....**

1).25-03-26 తేదీన నంద్యాల నుండి అనంతపురం వెళ్ళుటకు నంద్యాలలో బస్సులు ఎక్కడం జరిగింది. బస్సులో ఎక్కువ రద్దీ ఉండడంతో బంగారు నగలతో ఉన్న బ్యాగు డ్రైవర్ వెనక సీట్ లో కూర్చున్న ఇద్దరు మహిళలు ఇవ్వడం జరిగింది. కొన్ని నిమిషాల్లో మేము వెంటనే వాటిని తీసుకున్నాము. కానీ మేము ధర్మవరం వెళ్లి చూడగా బ్యాగ్ లోని పర్సులో బంగారం నగలు కనపడటం లేదు కావున పోయిన మా బంగారు నగలని కనిపెట్టి మాకు న్యాయం చేయాలని నంద్యాల పట్టణానికి చెందిన సాయి చైతన్య జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.

2).నాకు ఉద్యోగం ఇప్పిస్తానని నా వద్ద నుండి రెండు లక్షల రూపాయలు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేసిన బెంగళూరు జాబ్ కన్సల్టెన్సీ కి చెందిన బుక్కి సేవల నాయక్ పై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని నంద్యాల టౌన్ జ్ఞానాపురం కు చెందిన లావణ్య జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.

3).నేను 2024లో కొండారెడ్డి అను వ్యక్తి దగ్గర నుండి 25 లక్షలకు వరుకోత మిషన్ కొన్నాను దానికి సంబంధించిన స్పేర్ సామాన్లు ఇంతవరకు ఇవ్వలేదు. ఎక్కువగా రిపేర్లు వస్తుందని చెప్పినా స్పందించడం లేదని నాకు న్యాయం చేయండని నెహ్రూ నగర్ కు చెందిన వంశీ కుమార్ రెడ్డి జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.

# సచివాలయ సిబ్బంది అవినీతిపై!..ఎం.పి.పి,ఆగ్రహం!..

**విచారణకు డిమాండ్!..**

**ఎం.పి.పి.కారం లక్ష్మీ!..**

**వి.ఆర్.పురం,ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి ప్రతినిధి)**మండల పరిధిలోని పెద్దమట్టపల్లి సచివాలయాన్ని సోమవారం ఎం.పి.పి. కారం లక్ష్మి,సి.పి.ఎం,పార్టీ బృందంతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా సచివాలయ,పనితీరుపై స్థానిక ప్రజలుఆమెకు ఫిర్యాదుల చేశారు. ముఖ్యంగా సచివాలయ కార్యదర్శి వైఖరిపై ప్రజలు తీవ్రఅసహనం వ్యక్తంచేశారు. సర్టిఫికెట్లకు భారీ వసూళ్లు ?సచివాలయ సందర్శనకు వచ్చిన ఎం.పి.పి,వద్ద ప్రజలు తమ బాధలను ఏకరువు పెట్టారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందజేయాల్సిన సేవలపై కార్యదర్శి భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు.?కులధృవీకరణ పత్రాలు,మరణధృవీకరణ పత్రాలు,జనన ధృవీకరణ పత్రాలు వీటిని జారీ చేయడానికి కార్యదర్శి సామాన్యుల దగ్గరనుంచి అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని,ఆరోపించారు. డబ్బులు ఇవ్వనిపక్షంలో పనులను నెలలతరబడి పెండింగ్‌లో పెడుతున్నారని ఎం.పి.పి, దృష్టికి తీసుకువచ్చారు.?నిర్లక్ష్యంపై ఎం.పి.పి, హెచ్చరిక ప్రజల ఫిర్యాదులపై ఎం.పి.పి.కారం లక్ష్మి,తీవ్రంగా స్పందించారు. సచివాలయ వ్యవస్థ ఉద్దేశమే ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమని,ఇక్కడ పరిస్థితి దానికివిరుద్ధంగా ఉందని మండిపడ్డారు.ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాల్సిన కార్యదర్శి,విధి నిర్వహణ లో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించడమే కాకుండా,పేద ప్రజల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేయడం అక్షంత వ్యమైననేరంగాతక్షణ చర్యలకు డిమాండ్ చేశారు.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సచివాలయ కార్యదర్శిపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరపాలని ఎం.పి.పి డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న సదరు అధికారిని తక్షణమే విధులనుంచి తొలగించాలని ఆమె కోరారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇటువంటి అవినీతి



చర్యలను సహించేది లేదని, అవసరమైతే ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో ఎం.పి.పి,తో పాటు ఎంపి.టి.సి, ప్రదీప్ కుమార్,సి.పి.ఎం,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు,జిల్లాకమిటీ సభ్యులు సోయం చిన్నబాబు,మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పంకు సత్తిబాబు,నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గోకవరంలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు









**పలు చోట్ల పార్టీ జెండాను ఎగరవేసిన కంబాల..**

**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 06::** విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గోకవరంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలిత గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ వద్ద 70 అడుగుల పార్టీ జెండాను కంబాల శ్రీనివాసరావు ఎగరవేశారు. అనంతరం గోకవరం ఎంపీడీవో కార్యాలయం సమీపంలో పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం గోకవరం నుంచి రాజమండ్రి వెళ్లే రహదారిలోని ఇర్లంకపల్లి జంక్షన్ సమీపంలో 70 అడుగుల నూతన పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ప్రజలకు స్వీట్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 06 అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వానీ ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ, ఈ రోజు విస్తృతంగా విస్తరించిందన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలోనే అత్యధిక సభ్యత్వాలు నమోదైన పార్టీగా ఎదిగిందన్నారు. మన భారతదేశం ఈ రోజు సురక్షితంగా ఉందంటే మన ప్రధాని నరేంద్ర మోడీయే కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, కరిబండి వెంకటేశ్వరరావు, రాయపాటి సత్యనారాయణ, ఆనం చెల్లరావు, దేశాల నరేష్, నాగ రమేష్, కంబాల త్రిమూర్తులు, మళ్ల అదిశేషు, దొరబాబు, కందికట్ల మూర్తి, కేబుల్ రాజు, ఆదం మణికంఠ, నెల్లి శ్రీను, తుమ్మల బుజ్జి, పదిలం చక్రారావు, మందపాటి సతీష్, పలకం శెట్టి శ్రీను, కాకర దుర్గారావు, నందూరి దుర్గారావు, మళ్ల సుభద్ర, కాళ్ళ సత్యవతి, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను కష్టాలనుండి కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే

## అన్నమయ్య జిల్లా రాయచోటి ఆర్డిఒ కార్యాలయ ఎ ఒ తులసమ్మకు

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా బృందం వినతి.

**రాయచోటి ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి** రైతులు పడుతున్నటువంటి సమస్యలను సోమవారం ఆర్ డి ఒ కార్యాలయ ఎ ఒ తులసమ్మకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఏప్రిల్ ఒకటి నుండి రైతులు తీసుకున్న క్రాఫ్ లోన్లు రెన్యువల్ చేయడం జరుగుతున్నదని,గత సంవత్సరంలో తీసుకున్న తేదికంటే ఒక రోజు ముందే రెన్యువల్ చేయాలనునది ప్రభుత్వ ఆదేశాలని, రెన్యువల్ చేయుటకు వన్ బి లు అవసరం ఉన్నాయని, మీ సేవలో కాని, సచివాలయంలో కాని వన్ బి లు తీసుకోవాలంటే ఒరిజినల్ వన్ వీలు రావడం లేదని, డూప్లికేట్ వన్ బి లు మాత్రం వస్తున్నాయని, బ్యాంకు వారిని సంప్రదించగా ఒరిజినల్ వన్ బి లు వస్తేనే లోన్లు పెంచి చేస్తాము, డూప్లికేట్ వన్ బిలు వస్తే మీరు ఎమ్మార్వో ఆఫీసులో సంతకాలు తీసుకొని రమ్మని రైతులకు చెబుతున్నారని ఎ ఒ గారికి తెలిపారు.గత ఏడాది రైతులు ఓల్డ్ పట్టాలకు, డి కె టి పట్టాలకు కూడా బ్యాంకులలో లోన్లు తీసుకొని ఉన్నారు, ప్రస్తుతం డి కె టి ఉన్న పట్టాలకు వన్ బి రావడం లేదని అధికారులు చెబుతున్నారు. ఈ విపత్కర పరిస్థితులను అధిగమించడానికి రైతు సమస్యలను అధికారులు ప్రభుత్వాలకు తెలియజేసి వన్ బి లు వచ్చే విధంగా చేయాలని తెలిపారు.ఈ ఖరీఫ్ సీజన్ కు లోన్లు పెంచి చేస్తామని ప్రభుత్వాలు చెప్పడం జరిగిందని, చెప్పిన విధంగా రైతులకు సహాయం అందడం లేదని, రైతులను కాపాడే బాధ్యత అధికారులు, నాయకుల పైన ఉందని, రైతుల దీన స్థితిని గుర్తించి ఒరిజినల్ వన్ బి లు వచ్చేవిధంగా చొరవ తీసుకోవాలని వారు ఎ ఒ తులసమ్మకు సూచించారు. ఖరీఫ్ సీజన్ పంట ఖర్చులు ఒకవైపున, పిల్లల చదువులు మరోవైపున రైతుల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా ఉందని వారు వినతి పత్రంలో ఎ ఒ కు తెలిపారు. మామిడి తోటలకు కూడా అనుకున్న విధంగా కాపు లేదని, మామిడి తోటలకు ఇన్సూరెన్స్ కట్టించుకోవడం జరిగింది, ఇన్సూరెన్స్ విషయం ఏమైనదో కూడా తెలియడం లేదని వారు ఎ ఒ కు తమ బాధను తెలియజేసుకున్నారు. ఏప్రిల్ నెలాఖరుకల్లా



ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లించి, అర్హులైన రైతులకు ఇన్సూరెన్స్ వచ్చే విధంగా చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి వారి ఆధ్వర్యంలో ఏవో తులసమ్మకు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఏరియా అధ్యక్షుడు హరినాథ్ నాయుడు, కార్యదర్శి అంజాద్ అలీ ఖాన్, రామాపురం మండలం అధ్యక్షుడు షబ్బీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# దువ్వూరు లో...బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**దువ్వూరు,ఏప్రిల్ 06 ( ప్రజా జ్యోతి )** భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని దువ్వూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మూడు రోడ్ల కూడలిలో బస్సు షెల్టర్ పక్కన పార్టీ దిమ్మెను ఏర్పాటు చేసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఎస్ఐఆర్ మైదుకూరు అసెంబ్లీ కన్వీనర్ ఆరవేటి హరికృష్ణ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం బిజెపి జిందాబాద్, మోడీ గారి నాయకత్వం వర్ధిల్లాలి, పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ గారి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరవేటి హరికృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో బిజెపి అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందన్నారు.సబ్కో సాత్ సబ్కా వికాస్ అందరినీ కలుపుకుంటూ అందరికోసం బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బిజెపి కార్యకర్తల పార్టీ అని, కార్యకర్తల త్యాగాల వల్లనే పార్టీ ఈరోజు ఈస్థాయికి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె సుబ్బారెడ్డి, బిజెపి మాజీ మండలాధ్యక్షులు అమ్మిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మనోహర్ రెడ్డి, రామ ముని రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ఎస్ బ్రహ్మాచారి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి నెలటూరు రంగనాథ్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు చింతకుంట భాష, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బాలనాగిరెడ్డి ఏరువ, భైరవ, వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్ యాదవ్, మండల బిజెపి ఉపాధ్యక్షులు రామ సుధాకర్, కృష్ణారెడ్డి, శాగం రెడ్డి బాలలింగారెడ్డి, బాలమున్ రెడ్డి, రామకృష్ణ ఆచారి, కిషోర్ గుప్తా, నరసింహ గుప్తా, పాపినేని నరేష్ రాయల్, నరేంద్ర రాయల్, కేశవరెడ్డి, తదితరు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నీటి భద్రత....సాగు నీటి సంఘాల బాధ్యత

### సాగునీటి భద్రతపై 100 రోజుల ప్రత్యేక కార్యచరణ



**హోళగుంద, ఏప్రిల్ 06, ప్రజా జ్యోతి న్యూస్ –** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నీటి భద్రత... సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో భాగంగా భూగర్భ జలాల పునరుద్ధరణ, నీటి సంరక్షణే లక్ష్యంగా పనులు ప్రారంభిస్తున్నట్లు ఎల్ఎల్సీ ఎ ఈ ఈశ్వర్ తెలిపారు.సోమవారం స్థానిక 55 వ నెంబరు డిస్ట్రిబ్యూటరీ వద్ద పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి భద్రత....సాగు నీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని ప్రభుత్వం 100 రోజుల ప్రత్యేక కార్యచరణతో కాలువలు మరమ్మత్తులు, సమ్మర్ స్టోరీస్ ట్యాంకుల మరమ్మత్తులు,పిల్లకాలువలు మరమ్మత్తులు చెరువులకు వంకల మళ్లింపు, చెక్ డామ్ నిర్మాణాలు,చెక్ డామ్ మరమ్మత్తులు, పూడికతీత పనులను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షుడు ఉస్మాన్,హెబ్బటం ముసలయ్య, సాగునీటి సంఘం ఉపాధ్యక్షుడు సిద్ధిక్, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు మిక్కిలినేని శ్రీనివాసులు,సభ్యులు దుర్గప్ప,నాగప్ప, టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య,కర్నూలు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుబాన్,టిడిపి నాయకులు మురళి,కురువ మల్లి,రైతులు పాల్గొన్నారు.

# దుక్క చత్రపతి రెడ్డి స్మారకార్థం యువకులకు క్రికెట్ కిట్ల పంపిణీ



**మెలియాపుట్టి (ప్రతినిధి) ప్రజా జ్యోతి ఏప్రిల్ 6:** ఈరోజు మెలియాపుట్టి మండల కేంద్రంలో దుక్క చత్రపతి రెడ్డి స్మారకార్ధం కుమారుడు దుక్క నరసింహారెడ్డి (బాబు) యువతకు పదివేల రూపాయలు విలువ చేసే క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి (బాబు) మాట్లాడుతూ తనకు చిన్నప్పటినుండి క్రికెట్ అంటే ఎంతో ఇష్టమని, ఇప్పుడున్న యువతరం చెడు అలవాట్లకు దూరంగా ఉండి, క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో తన తండ్రి జ్ఞాపకార్థం కిట్ల పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్నాన ఈశ్వరరావు, పరపటి లింగరాజు, పరపటి రవికుమార్ రెడ్డి, పట్నాన మన్మధ, స్థానిక యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అధిక వడ్డీ సహాయం కాదు బలహీనులపై దోపిడీ

**సిపిఐ.**




**గాలివీడు ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలో అధిక వడ్డీ వేధింపుల కారణంగా ఒక కుటుంబం ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గాలివీడు పట్టణం శెట్టివారిపల్లెలో అధిక వడ్డీలు చెల్లించలేక మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న మారువేణి. మల్లికార్జున,రాణి దంపతుల కేసులో సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలన్నారు. కొందరు వడ్డీ వ్యాపారులు అమానుషంగా అధిక వడ్డీలు వసూలు చేస్తూ పేద ప్రజలను ఆర్థికంగా, మానసికంగా వేధించడం వల్ల ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనకు బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ ఘటనలో అనాథలుగా మారిన చిన్నారుల బాధ్యతను ప్రభుత్వం తీసుకుని, వారి విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుకు పూర్తి భరోసా కల్పించాలని ఆయన అన్నారు. ఇటువంటి వడ్డీ వ్యాపారుల అక్రమాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పేద ప్రజలను దోచుకునే వడ్డీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటేనే సమాజంలో న్యాయం నెలకొంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జక్కల వెంకటేసు, ఆంజనేయులు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# వరిగిటి బాలరాజు కు అరుదైన పురస్కారం



**అంబాజీపేట ఏప్రిల్ 6 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు కు చెందిన రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్ వరిగిటి బాలరాజు కు అరుదైన పురస్కారం లభించింది."వికసిత్ భారత్ 2047" సందర్భంగా గోవా లో జరిగిన అంతర్జాతీయ మేధో సంస్కృతిక సామాజిక పర్యాటక వారసత్వం పై సదస్సు జరిగింది.ఇందు నృత్యం, సంగీతం, మాయాజాలం,కళలు పర్యటకోత్సవం 64 కళా విభాగాలలో అత్యధికంగా సేవలు అందించిన వారిని అన్ని రాష్ట్రాల నుండి ఈ సదస్సు కు పిలవడం జరిగింది. బాలరాజు గత ఐదు సంవత్సరాల నుండి సామాజికంగా ఎన్నో కార్యక్రమాలు చేయడం వలన ఈయనను గుర్తించడం జరిగింది.కనుక టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ గోవా ( డిజియం) దీపక్ నార్వేకర్ కర్ణాటక రాణి చెన్నమ్మ యూనివర్సిటీ ప్రొఫెసర్ సి.యమ్ త్యాగరాజా వారి చేతుల మీదుగా గోవాలో బాలరాజు షీల్డు,ప్రసంశా పత్రం అందుకున్నారు.ఈ కార్యక్రమం డా. ఎస్. ఆదినారాయణ నిర్వతించారు.ఈ సందర్భంగా బాలరాజు ను అభినందించిన వారిలో పుల్లేటికుర్రు మాజీ సర్పంచ్ లు నూకపెయ్యి చిన్న,అందే ముక్తేశ్వర రావు,కాండ్రేగుల గోపాల కృష్ణ,పుల్లేటికుర్రు యమ్ పి టి సి సభ్యులు వడల క్రుష్ణమూర్తి,పబ్బినీడి రాంబాబు, కుసుమె వెంకటేశ్వ రావు,కత్తుల ఏసురత్నం,నెల్లి శ్రీనివాసరావు, కాగిత రాజీవ్ ప్రసాద్, మాజీ యమ్ పి టి సి సభ్యులు కత్తుల బాలరాజు లు ఉన్నారు

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో 'సాయి సాంకేతిక 2K26'కు అపూర్వ స్పందన





**పరిశ్రమ నిపుణుల సూచనలతో విద్యార్థులకు సాంకేతిక అవగాహన**

**రాయచోటి ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నిర్వహించిన "సాయి సాంకేతిక 2ఖ26" కార్యక్రమానికి విద్యార్థుల నుంచి అపూర్వ స్పందన లభించింది. సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమ అవసరాలు మరియు ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల ఇంజనీరింగ్ కళాశాలల నుండి మొత్తం 340 మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని ఆసక్తిగా వినిపించారు. ఈ కార్యక్రమానికి కామెట్ సంస్థ, హైదరాబాద్ రీజినల్ మేనేజర్ మిస్టర్ శామ్యూల్ జ్యూస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో నూతన టెక్నాలజీలపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని ఆయన అన్నారు. కామెట్ సంస్థకు చెందిన అసిస్టెంట్ మేనేజర్ శ్రీమతి టీ. చాముండేశ్వరి మాట్లాడుతూ, విద్యార్థులు తమ కెరీర్ లక్ష్యాలను ముందుగానే నిర్ణయించుకొని, నిరంతరం నేర్చుకునే తత్వాన్ని అలవరచుకోవాలని సూచించారు. పరిశ్రమలో విజయవంతం కావడానికి ప్రాక్టికల్ నాలెడ్జ్, టీమ్ వర్క్ మరియు ఇన్నోవేషన్ చాలా ముఖ్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ ఎస్. ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు శ్రమ, పట్టుదలతో చదువుకొని దేశ అభివృద్ధికి తోడ్పడే ఇంజనీర్లుగా ఎదగాలని ప్రేరణనిచ్చారు. విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్పథంపెంపొందించుకోవాలని ఆయన సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ మాట్లాడుతూ, విద్యార్థుల్లో సాంకేతిక అవగాహన పెంపొందించడానికి మరియు వారి సృజనాత్మకతను వెలికితీయడానికి ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులు మరియు సాంకేతిక నమూనాలను ప్రదర్శించి మంచి ప్రతిభ కనబరిచారని ఆయన అన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ మాట్లాడుతూ, విద్యార్థులు సాంకేతిక రంగంలో ఉన్న కొత్త అవకాశాలను ఉపయోగించుకొని తమ ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా భవిష్యత్ కెరీర్‌కు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బేసిక్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎం. నాగేంద్ర సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్‌లు, సాంకేతిక క్విజ్‌లు, ఆవిష్కరణల ప్రదర్శనలు మరియు ఇతర సాంకేతిక పోటీలు నిర్వహించబడ్డాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపికలు మరియు ప్రశంస ప్రతాలను అందజేశారు . కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి పి. శుభహాన్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఏ. కరుణాకర్, విభాగాధిపతి పీ శ్రావణ్, మేనేజ్మెంట్ విభాగ అధిపతి మరియు ట్రైనింగ్ అండ్ ప్రెస్ మీట్ అధికారి డాక్టర్ కే. ఇంతియాజ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఏ.నరేష్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ వి.ప్రతాప్ రావు అధ్యాపకులు పాల్గొన్నారు.

# నంద్యాల పట్టణంలో ఎంసెట్, నీట్, జేఇఇవంటి కోచింగ్ సెంటర్లో ఫీజుల దోపిడీ అరికట్టాలి ఎఐయస్ఎఫ్

**ఎంసెట్, నీట్, జేఇఇవంటి కోచింగ్ సెంటర్లో మాయాజాలం విద్య వ్యాపారి కరణ చేయడం**

**బనగానపల్లె (నంద్యాల) ప్రజాజ్యోతి ప్రతినిధి= 6** నంద్యాల జిల్లాలో విద్యా వ్యాపారం ఆపాలి కోచింగ్ సెంటర్ల ఫీజుల దోపిడీపై తక్షణమే చర్యలు తీసుకోవాలి ఎఐయస్ ఎఫ్ నంద్యాల పట్టణం ముఖ్య నాయకులసమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారులను హెచ్చరించిన ఎఐయస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎర్రిస్వామి ఎఐయస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి .ఎర్రిస్వామి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ప్రైవేట్ కళాశాల లు ఎంసెట్, నీట్, జే ఇఇవంటి కోచింగ్ సెంటర్లో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కంటే మూడు నుండి ఐదు రెట్లు అధికంగా వసూలు చేస్తున్నారు, నంద్యాల జిల్లా కేంద్రం తో పాటు జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో వెలుస్తున్న కోచింగ్ సెంటర్లు విద్యను అంగడి సరుకుగా మారుస్తున్నారని, అలాగే వేలలో ఫీజులు వసూలు చేస్తూ మెటీరియల్స్ కోసం స్పెషల్ కోచింగ్ అంటూ విద్యార్థుల నుండి అదనపు ఫీజులు వసూలు చేస్తూ అలాగే ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు వరకు విద్యార్థులను బంధించి వారి సృజనాత్మకను చంపేస్తూ కేవలం ర్యాంకు మిషన్లుగా మార్చడం మరియు వేళల్లో ఫీజులు తీసుకున్న కనీస మౌలిక సదుపాయాలు లేకుండా కనీస భద్రత లేని భవనాల క్లాసులు నిర్వహించడం పేద విద్యార్థు నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ అదేవిధంగా కోచింగ్ సమయంలో అదనపు క్లాస్ లు , స్టడీ మెటీరియల్ పేరుతో జరిపే వసూళ్లను అడ్డుకోవాలని కావున తక్షణమే జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు స్పందించి వెంటనే కోచింగ్ సెంటర్ల తనిఖీ చేపట్టి అధిక ఫీజులు వసూలు చేసే సంస్థల ను గుర్తింపు రద్దు చేసి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నంద్యాల జిల్లాను విద్య హబ్ గా




మార్చాలి గాని, విద్య వ్యాపార కేంద్రంగా మార్చకూడదని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎఐయస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శశి రెడ్డి ఎఐయస్ఎఫ్ నాయకులు మనోజ్,, మహేష్ నాగార్జున రాజు తదితరులు పాల్గొన్నారు

# పిఠాపురం సిఐ జి. శ్రీనివాస్. ఆధ్వర్యంలో ఎవర్నెస్ ప్రోగ్రాం





**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) బోరా శివారెడ్డి.** గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ సోమవారం పిఠాపురం సిఐ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఎవర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఆటో డ్రైవర్లు పాటించవలసిన, రోడ్డు నిబంధనలను, ట్రాఫిక్ రూల్స్, పాసింజర్లపై ఎలా ప్రవర్తించాలని విధానం గురించి, యాక్సిడెంట్లు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిఐ . జి. శ్రీనివాస్ వివరించారు. ఈ సందర్భంగా జి శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రైవర్లకు ట్రాఫిక్ సిగ్నల్‌లను అనుసరించడం, రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేయకుండా ఉండడం మరియు సిగ్నల్స్ జంపింగ్ చేయకుండా ఉండడం గురించి అవగాహన కల్పించారు. అలాగే ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించడం పట్ల అవగాహన కల్పించారు. డ్రైవర్లు ప్రయాణికులతో సరిగ్గా ప్రవర్తించాలని, అధిక చార్జీలు వసూలు చేయకూడదని , మీటర్లను ఉపయోగించుకోవాలని , అతివేగం, లేదా నిర్లక్ష్యపు డ్రైవింగ్ నివారించాలని పిఠాపురం సీఐ శ్రీనివాస్ తెలిపారు. అలాగే అద్దాలు, మరియు భద్రత గ్రాబ్ హ్యాండిల్స్ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ధూమపానం, మత్తు పదార్థాలు చేయవద్దని అలాగే వాహనం నడిపినప్పుడు మద్యం సేవించవద్దని తెలిపారు. అలాగే ఆటో యొక్క డ్రైవింగ్ లైసెన్స్, ఒరిజినల్ పేపర్లు ఉండాలని ట్రాఫిక్ నియమాలను పాటించాలని సిఐ జి. శ్రీనివాస్ తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో సిఐ జి .శ్రీనివాస్ ఎస్సై అ. రామకృష్ణ , కొసిరెడ్డి రాజా ఆటో కార్మికులకు నూతన ఖాకి షర్టలను స్వచ్ఛభారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులకు ఖాకి చొక్కాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ . జి శ్రీనివాస్, ఎస్సై చీ. రామకృష్ణ, కొసిరెడ్డి రాజా, అమ్మిరాజు టైలరింగ్ ప్రెసిడెంట్ బత్తుల కొండలరావు పెనికొండ రాజేష్, కూరాకుర పాపారావు,గుదే నాగేశ్వరావు తదితర పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం

**బోజ్జిగుప్పలో పార్టీ జెండా ఆవిష్కరించిన నాయకులు**

**ప్రపంచంలోనే అతిపెద్ద శక్తిగా బీజేపీ: నల్లజాల శ్యాంప్రసాద్**



**ఎటపాక, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎటపాక మండల పరిధిలోని బోజ్జిగుప్ప గ్రామంలో సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. జాతీయ పార్టీ పిలుపులో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీజేపీ యువమోర్చా నాయకుడు మూడే సతీష్ కుమార్ నాయక్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా పార్టీ దిమ్మెను నిర్మించి, పార్టీ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు.

**దేశ ప్రయోజనాలే పరమావధి:**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ మండల అధ్యక్షుడు నల్లజాల శ్యాంప్రసాద్ మాట్లాడుతూ.. 1980 ఏప్రిల్ 6న అటల్ బిహారీ వాజ్‌పేయి సారథ్యంలో చిన్న మొక్కగా ప్రారంభమైన బీజేపీ, నేడు మహావృక్షమై ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని కొనియాడారు. "దేశం మొదట పార్టీ తర్వాత వ్యక్తిగతం చివర" అనే ఉన్నతమైన సిద్ధాంతమే పార్టీని ఈ స్థాయికి చేర్చిందన్నారు. కేవలం ఇద్దరు ఎంపీలతో మొదలైన ప్రస్థానం, నేడు దేశాన్ని తిరుగులేని శక్తిగా మార్చిందని, వరుసగా మూడు సార్లు కేంద్రంలో అధికారాన్ని కైవసం చేసుకోవడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

**సంక్షేమమే లక్ష్యంగా మోదీ పాలన:**

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం, దేశాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని శ్యాంప్రసాద్ అన్నారు. 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో భాగంగా భారత్ నేడు ప్రపంచ దేశాలతో పోటీ పడుతోందని, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చింత దుర్గారావు, మాజీ కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లా ప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గంధం జయమ్మ, మండల ప్రధాన కార్యదర్శి మడకం వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు గొండపూడి రమేష్ పాల్గొన్నారు. అలాగే ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ములకలపల్లి రామకృష్ణ, మండల కార్యదర్శి దేగల ముత్యాలరావు, సీనియర్ నాయకులు కల్లూరి కృష్ణ, యువమోర్చా నాయకులు తురం విజయ్ తదితర కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్లో మైనార్టీల సంక్షేమం ఆర్థిక మరియు అభివృద్ధి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే సాధ్యం

**గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు**



**రాయచోటి ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కరే ముస్లిం మైనార్టీల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారి స్తున్నారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. సోమవారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూమైనార్టీల విద్యకు ముఖ్యంగా తొలి ప్రధాన ఇవ్వడంతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు చంద్రబాబు గారు అధికారంలోకి వచ్చిన తర్వాతే రాష్ట్రంలో మైనారిటీలకు అభివృద్ధి జరిగిందని మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు కృషి ఫలితంగానే ఉర్దూ అకాడమీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు అయ్యాయి అన్నారు ముస్లిం బిడ్డలకు సాంకేతిక విద్య అవకాశాన్ని కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు నేడు లక్షలదిమంది విదేశాలలో విద్యను అందిస్తున్నారంటే దానికి కారణం గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారే అని చెప్పారు. మెగా డీఎస్సీ ద్వారా ముస్లిం మైనార్టీలకు దాదాపు 30%కు పైగా ఉద్యోగాలు లభించాయన్నారు గత వైసిపి ప్రభుత్వ హయాంలో కబుర్లు చెప్పి కాలం చేశారని కనీసం వారి సొంత జిల్లాలో కడపలో హజ్ హౌస్ కూడా పూర్తి చేయలేకపోయారన్నారు. విజన్ ఉన్న ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని చెప్పారు 2003 వ సంవత్సరంలోనే ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలని సంకల్పించిన నాయకుడు దూరదృష్టి గల నేత ముస్లిం మైనార్టీల బంధువు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. దేవాలయాల్లో పూజారులకు వేతనాలు ఎలా ప్రతి నెల అందిస్తున్నారు అలాగే ఇమామ్ మోజోన్లకు వేతనాలు ఇవ్వాలని గొప్ప మనసుతో నారా చంద్రబాబునాయుడు ఇమామ్ కు 10000 మౌజన్ కు 5000 రూపాయలు అందిస్తున్న ఘనత నారా చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందని తెలిపారు హజ్ యాత్రికులకు లక్ష రూపాయలు సబ్సిడీ అందిస్తున్న ఘనత కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిదే అని తెలిపారు సుమారు 6000 కోట్లకు పైగా బడ్జెట్లో మైనారిటీ లసంక్షేమానికి కట్టుబడి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు తల్లికి వందనం పోస్టుమే ట్రిక్ స్కాలర్షిప్లు దీపం పథకం అంటే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు మైనార్టీలకు న్యాయం జరిగిందంటే ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంలోనే జరిగిందని చెప్పారు.

# వాడి పడేసిన ఇంజక్షన్ల మరియు సూదులు శిరంజీలు తో మూగజీవులకు ప్రాణహాని



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం మొల్లేటి మొగ కొత్తపాలెం వెళ్లే రహదారిలో వాడి పడేసిన ఇంజక్షన్ శిరంజి లు దర్శనమిస్తున్నాయి. వీటి వలన మూగజీవులు చనిపోయే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు. అలాగే అటు వైపు వెళ్లే పాద చారులు కూడా ఇబ్బంది పడుతున్నారు. గతంలో అనేక పత్రికలలో వార్తలు వచ్చిన వీటిపై చర్యలు తీసుకోకపోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారి ఇరువైపులా ఇంజక్షన్ చేసిన సూదులు, శిరంజిలు పడవేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మూగజీవుల ప్రాణాలు కాపాడాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు స్థానిక అధికారులను వివరణ కోరగా ఇంజక్షన్ మరియు సూదులు, శిరంజిలు తమవి కావని వివరణ ఇచ్చారు

# కత్తిపూడిలో సర్వాంగ సుందరంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయం-వెన్నా శివ

**--మే 9న విగ్రహా ప్రతిష్ట మహోత్సవం**




**కాకినాడ జిల్లాఏప్రిల్ 06( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** శంఖవరం మండలం కత్తిపూడిలో శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణపు పనులు శర వేగంగా చేపడుతున్నారు. రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మే 9వ తేదీన భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి విగ్రహా ప్రతిష్ట నేపథ్యంలో ఆలయ నిర్మాణపు పనులు జోరుగా కొనసాగుతున్నాయి. ఇదే ప్రాంగణంలో గోపాలకృష్ణ దేవాలయంతో పాటు విఘ్నేశ్వర ఆలయం,సుబ్రహ్మణ్యేశ్వర ఆలయం,కాలభైరవ ఆలయాలు రూపుదిద్దుకుంటున్నాయి. దాతల సహాయంతో సుమారు 2 కోట్ల రూపాయలతో కోనేరుతో సహా భక్తులకు అన్ని సౌకర్యాలు,వసతులు అందించే విధంగా ఈ ఆలయ నిర్మాణం చేపడుతున్నామని వెన్నా శివ తెలిపారు.

# ప్రతి అర్జీ నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలి

**- తహసీల్దార్ సంజీవ రెడ్డి**



దువ్వూరు,ఏప్రిల్ 06 ( ప్రజా జ్యోతి)ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి అర్జీ నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలని తహసీల్దార్ సంజీవ రెడ్డి తెలిపారు. ఏ అర్జీ వచ్చిన మళ్లీ మళ్ళీ తిరిగిరాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కార్యక్రమంలో తహసీల్దార్ అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారుల పాల్గొన్నారు.

# మన వి.ఆర్.పురంలో!..భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం!..

భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ముత్యాల రాంబాబు!..



**వి.ఆర్.పురం,ఏప్రిల్6(ప్రజాజ్యోతి ప్రతినిది)**మండలంలో భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ సందర్భంగా భారత్ మాతాకీ జై అంటూ పార్టీ నినాదాలతో జండా ఎగరవేశారు.ఒక అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, తెలిపారు.సోమవారం కార్యకర్తలు,నాయకుల ఆధ్వర్యంలో 46వ ఆవిర్భవ దినోత్సవంలో జెండా ఎగురవేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,కార్యకర్తలకు పలుసూచనలు ఇచ్చారు. "మనఊరు" మన జెండా"ప్రతి గ్రామంలో బి.జె.పి జెండా దిమ్మ ఏర్పాటు చేయాలని వివరించారు. కేంద్ర పథకాలపై ప్రజలో అవగాహన కల్పించాలి."జనతా వారధి ప్రజలసమస్యలను ప్రభుత్వందృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలన్నారు"మనసులో మాట" విద్యార్థులకు మంకీ బాతును చెరువచేసి జాతీయ స్థాయిలో చైతన్యం పెంపొందించేలా కృషిచేయాలని కార్యకర్తలకు సూచనలు సలహాలు సందేశాలుఅందజేశారు.1980 ఏప్రిల్6 నస్థాపించబడిన భారతీయజనతాపార్టీ దేశసేవే లక్ష్యంగాముందుకు సాగుతుందని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామిదేశంగా ప్రగతిపథంలో ముందుకు వెళ్తుందని వివరించారు.వికశిత్ భారత్, సుపరిపాల లక్ష్యంగా నేడు దేశంలోపరిపాలన ఉందన్నారు. కార్యక్రమంలో ఉయిక రత్తయ్య మండల సెక్రెటరీ సోది నాగేశ్వరరావు గిరిజన మోర్చా కామేశ్వరి జిల్లా కార్యదర్శి సన్యాసి మల్లయ్య, సీనియర్ నాయకులు,ఉయిక శంకరయ్య యువమోర్చా అధ్యక్షులు) ఉయిక పండు, దుర్గారావు,మల్లేష్, ముత్యాల శంకర్,కుందూరి పావని తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణ సాగునీటి సంఘాల బాధ్యత ఎమ్మెల్యే ముప్పిడి

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**తాళ్లపూడి, ఏప్రియల్6, ప్రజాజ్యోతి న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల నీటి భద్రత ప్రణాళిక కార్యక్రమాన్ని తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో కొత్త చెరువు వద్ద శంకుస్థాపన చేసి ప్రారంభించిన కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో భూగర్భ జలాలు అడుగంటడం కారణంగా కరవు పరిస్థితులు తలెత్తకుండా ప్రత్యేక చర్యల దిశగా ప్రభుత్వం కార్యాచరణ చేసిందని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని అన్నారు. ఇందులో భాగంగా 100 రోజుల పాటు నీటి భద్రత--సాగునీటి సంఘాల బాధ్యత అంటూ ఒక కీలక నినాదంతో ముందుకు వెళుతుందని దీనిలో ప్రత్యేకంగా సాగునీటి సంఘాలది ప్రత్యేక బాధ్యత అని తెలిపారు. అనంతరం గజ్జరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో కే ఆనందరావు, గోదావరి డెల్టా సిస్టం చీఫ్ ఇంజనీర్ చినబాబు, ఎమ్మార్వో లక్ష్మీ లావణ్య, ఎంపీడీవో ఎస్ వేణుగోపాల్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడి సిహెచ్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి రుచిత,టిడిపి యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య, టిడిపి మండల అధ్యక్షుడు సిద్దా దుర్గాప్రసాద్, పైడిమెట్ట నీటి సంఘం అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీరామచంద్రమూర్తి, దండ మూడి శేషు, కొర్లపాటి లక్ష్మణరావు, అనపర్తి ప్రసాద్, చలపాటి ప్రకాష్, కైగాల శ్రీనివాస్, కాకర్ల సత్యేంద్ర,కాకర్ల శ్రీను, అన్నమరెడ్డి సత్తిబాబు, కూచిపూడి గణపతి, అన్నమరెడ్డి రమణ, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు ప్రత్యేక అధికారులు. దొర్నిపాడు

**దొర్నిపాడు. ప్రజాజ్యోతి న్యూస్. మార్చి 06.( టి అఖిల్ రిపోర్టర్ )** దొర్నిపాడు మండలంలోని 11 పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించారు.సర్పంచుల పదవికాలం ముగియడం తో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అర్జునాపురం. బుర్రారెడ్డిపల్లె. చాక రాజువేముల కు ఎంపిడిఓ సావిత్రి. క్రిష్టిపాడు. డబ్ల్యూ గోవిందిన్నె. డబ్ల్యూ కొత్తపల్లి గ్రామాలకు డిప్యూటీ ఎంపిడిఓ చంద్రమౌళి. రామచంద్రపురం. అమ్మిరెడ్డి నగరం దొర్నిపాడు కు. డిప్యూటీ ఎంపిడిఓ శివప్రసాద్. గుండుపాపుల. కొండాపురం గ్రామాలకు తహసీల్దార్ సుభద్ర ను నియమించారు.

# ఘనంగా బిజెపి 47 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తాళ్లపూడి, ఏప్రియల్6, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పార్టీ జెండా ఎగరవేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచం లో అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ ఎదగడం గర్వకారణమని తెలిపారు. కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేసి పార్టీ అభివృద్ధికి దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరపు జితేంద్ర రవి, మల్లిపూడి రాజేష్, వెలుగుబంటి బాలకృష్ణ, ప్రగడ సత్యనారాయణ, చెల్లింకుల రాధాకృష్ణ, జొన్నకూటి రవితేజ, గుల్లి సత్యనారాయణ, శంకు దుర్గాప్రసాద్, కిలాని వెంకటరమణ, తిరుమల శెట్టి కృష్ణ, పి ప్రభాకర్, మరపట్ల వివేకానంద, కూసి ఉదయభాస్కర్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పంటపాలెంలో..... కమల వికాసం.

పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జెండా ఆవిష్కరణ.

ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పార్టీ అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి.



**ముత్తుకూరు, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** పంటపాలెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ కమల వికాసం చేసింది. సోమవారం సాయంత్రం ఆ పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన పార్టీ జెండాను ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పార్టీ అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి ఆవిష్కరించారు. స్థానిక పార్టీ నాయకులు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు వడ్లమూడి వెంకట రమణయ్య నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు వేళ్ళపాలెం సంపత్ రెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. పార్టీ సీనియర్ నాయకులు రవీంద్రరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కార్యకర్తలు, గ్రామస్తులు హాజరయ్యారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు శీపారెడ్డి మాట్లాడారు. పంటపాలెం గ్రామపంచాయతీకి కేంద్ర ప్రభుత్వం ద్వారా కోట్ల రూపాయలు నిధులు మంజూరు కాగా అనేక అభివృద్ధి పనులు జరిగినట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేస్తూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామని జిల్లా పార్టీ అధ్యక్షులు అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పంటపాలెం కేంద్రంగా నిర్వహించడం కార్యకర్తల్లో జోష్ నిప్పిందని ఆయన తెలిపారు. వరుసగా మూడు ధపాలుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ఏర్పడడం ప్రజల అదృష్టమని జిల్లా పార్టీ అధ్యక్షులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి గుమ్మడిసంధ్యారాణిని మర్యాదపూర్వం కలిసిన యూత్ అధ్యక్షుడు శ్యామ్.



**అనంతగిరి మండలం. ఏప్రిల్ 6. ప్రజా జ్యోతి న్యూస్.** రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామ రాజు జిల్లా అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు. యూత్ అధ్యక్షుడు దుంబరి శ్యాం సోమవారం నాడు రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి యువతకు మీ సహాయక సహకారాలు అందజేయాలని శ్యామ్ కోరారు.

# గోడిగనూరు గ్రామంలో టీడీపీ నాయకుడికి ఘన నివాళి



**చాగలమర్రి , ఏప్రిల్ 06( ప్రజాజ్యోతి న్యూస్ );** చాగలమర్రి మండలం గోడిగనూరు గ్రామం ఎస్సి సామాజిక వర్గానికి చెందిన టిడిపి నాయకుడు నరసింహుడు గుండెపోటుతో ఆదివారం అర్ధరాత్రి సమయంలో అకాల మరణం చెందరు.ఆయన మృతదేహానికి నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు పూలమాల వేసి భౌతికకాయానికి నివాళులర్పించారు. సల్లా నాగరాజు మాట్లాడుతూ భూమా కుటుంబం అన్ని వేళల మీకు రక్షణగా ఉంటుదని ధైర్యం చెప్పారు. నివాళులర్పించిన వారిలో టిడిపి నాయకులు టిఎన్టియుసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గుత్తి నరసింహులు, ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు కసినేని ఓబులేసు, సురేంద్ర మోహన్ హరి తదితరులు సంతాపం తెలియజేశారు.

# జలధర కార్యక్రమం లైవ్ వీక్షించిన గుంతకల్లు టిడిపి నాయకులు



**గుంతకల్లు ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):** సోమవారం తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికి మండలంలో నిర్వహించిన జలధర కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని గుంతకల్లు పట్టణంలో లైవ్ ద్వారా టిడిపి నాయకులు వీక్షించారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు, గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి సూచనల తో గుంతకల్లు పట్టణ మున్సి పాలిటీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ లైవ్ వీక్షణలో కాలువలు మరియు చెరువుల కమిటీ సభ్యులు, కూటమి ప్రభుత్వ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా రాష్ట్ర అభివృద్ధి, సాగు నీటి ప్రాధాన్యత, రైతుల సంక్షేమంపై ముఖ్యమంత్రి సందేశాన్ని అందరూ ఆసక్తిగా వీక్షించారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కలిసిన అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు. ప్రధాన కార్యదర్శి నరేంద్ర.

పార్టీ ఉపాధ్యక్షుడు భీమరాజు.

పార్టీ సీనియర్ నాయకుడు బిడ్డ లక్ష్మణ్. యూత్ అధ్యక్షుడు శ్యామ్.



**అనంతగిరి మండలం. ఏప్రిల్ 6. ప్రజా జ్యోతి న్యూస్.**రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామ రాజు జిల్లా. అనంతగిరి మండల అభివృద్ధి కార్యక్రమాల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకొని మండల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కి తన నివాసంలో అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు. పార్టీ ప్రధాన కార్యదర్శి నరేంద్ర. పార్టీ ఉపాధ్యక్షుడు భీమరాజు. పార్టీ సీనియర్ నాయకుడు బిడ్డ లక్ష్మణ్. యూత్ అధ్యక్షుడు శ్యామ్ తదితరులు సోమవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి అభివృద్ధి సమస్యలుపరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రిగా తన సహాయ సహకారాలు వెల్లవేలల పార్టీ శ్రేణులకు ఉంటాయని మంత్రి సంధ్యారాణి భరోసా ఇచ్చినట్లు పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు సోమవారం ప్రజా జ్యోతి కి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు. కార్యకర్తలు వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికే క్రీడలు మొహమ్మద్ జమాల్ ఖాన్



**చింతూరు ఏప్రిల్,6 ప్రజాజ్యోతి** మానసిక ఉల్లాసానికి క్రీడలు ఉపయోగపడతాయని జే కే సిటీ చైర్మన్ ఎండి జమాల్ ఖాన్ పేర్కొన్నారు. సోమవారం చూటూరు గ్రామంలో సిపిల్ (చుటూరు ప్రీమియర్ లీగ్) మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ సోమవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకుని, టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మొహమ్మద్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. కేవలం గెలుపు ఓటముల కోసమే కాకుండా, క్రీడా స్ఫూర్తిని చాటుతూ స్నేహపూర్వక వాతావరణంలో పోటీలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు, క్రీడారంగానికి కూడా తమ జెకె సిటీ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దారయ్య మార్కెట్ కమిటీ సభ్యులు సల్మాన్ రాజు ,నిర్వాహకులు, స్థానిక పెద్దలు, పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు, యువత పాల్గొన్నారు

# హాజి హయత్ సబ్ గారి పార్థివాదేహానికి నివాళులు అర్పించిన యువ నేత సిబీ. మంజునాథ్ రెడ్డి



**గుంతకల్లు ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని 10వ వార్డ్ లో నివాసం ఉన్న 2వ పట్టణ పోలీస్ కానిస్టేబుల్ మున్వర్ బాబా తండ్రి రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ హాజీ హయత్ సబ్ మరణించిన విషయం తెలుసుకున్న వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం యువ నేత సిబి.మంజునాథ్ రెడ్డి వారి నివాసంకు వెల్లి పార్థివాదేహా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించటం జరిగింది. వారితో పాటు వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు ఎండిఆర్. ఖలీల్,ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షుడు ఎంఎం. రెహమాన్, పోలింగ్ బూత్ వింగ్ నియోజకవర్గం అధ్యక్షు డు షేక్ మౌలా, యూత్ వింగ్ నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ బాసిత్,వాణిజ్య విభాగం నియోజకవర్గం అధ్యక్షులు షాబుద్దీన్, పార్టీ సీనియర్ నాయకులు బి ఎం విటి మస్తాన్, వైయస్సార్ ఆర్టియు జిల్లా కార్యదర్శి ఎస్ఎస్ డ్యామ్ వలి,యూత్ వింగ్ కార్యదర్శి చిన్న,జూనెద్ తదితరులు నివాళులు అర్పించారు.

# శబరి,గోదావరి,పరివాహాక ప్రజలు జాగ్రత్తగా ఉండాలి!...

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి!...

ఏ.ఎస్.పి,బొడ్డు హేమంత్!...



**వి.ఆర్.పురం,ఏప్రిల్6 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** శబరి, గోదావరి పరిసర ప్రాంతాల ప్రజలు శబరి, గోదావరి, నదిలో ఈతకు వెళ్లవద్దని,ఏ.ఎస్.పి,బొడ్డు హేమంత్,సూచనలు చేశారు. సోమ వారం,శబరినదిలో ఈత కువెళ్లి,గల్లంతైన శివరామకృష్ణ సంఘటన స్థలమును పరిశీలించారు. ఎస్.డి.ఆర్.ఎఫ్, బృందానికి పోలీస్,రెవిన్యూ, సిబ్బందికి,తగుసూచనలు చేశారు. ఎవ్వరై నాసరే శబరినదిలో ఈతకు వెళ్లకుండా ఉండేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈపరిశీలన కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నప్ప రాజు,సర్కిల్ ఇన్స్పెక్టర్ సాధిక్,స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను పార్టీ కార్యాలయాలకు ధారాదత్తం చేస్తారా?

**జుల పేరుతో ఆక్రమణలు సాగిస్తే సహించం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు ధ్వజం**




**బనగానపల్లె( నంద్యాల) ప్రజాజ్యోతి ప్రతినిధి = 6** రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతలు ప్రజా ప్రయోజనాల కోసం ఉన్న ప్రభుత్వ భూములను పార్టీ కార్యాలయాల పేరుతో లీజులకు తీసుకోవడం దుర్మార్గమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ లు విమర్శించారు. సోమవారం సాయిబాబా నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నంద్యాల జిల్లా ఏర్పడి నాలుగేళ్లు పూర్తవుతున్న తరుణంలో, గతంలో నంద్యాల పట్టణం నూనెపల్లెలో ఉన్న వ్యవసాయ పరిశోధన భూములను కలెక్టర్ కార్యాలయానికి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల కోసం తీసుకుంటే ప్రశ్నించిన ఫరూక్.. నేడు ఆయన అదే ధోరణిని అవలంబిస్తున్నారని మండిపడ్డారు. నాడు ప్రతిపక్ష నేతగా ప్రశ్నించిన ఫరూక్, నేడు అధికారంలోకి రాగానే నంద్యాల జిల్లా కేంద్రంలోని నంద్యాల పట్టణం, నూనెపల్లె మార్కెట్ యార్డుకు చెందిన కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కేవలం అధికార పార్టీ తీసుకోవడం దుర్మార్గమన్నారు. మార్కెట్ యార్డుకు చెందిన రెండెకరాల భూమిని ఏడాదికి కేవలం వెయ్యి రూపాయల లీజుతో టీడీపీ జిల్లా కార్యాలయం కోసం తీసుకోవడంపై వారు ధ్వజమెత్తారు. గతంలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డిని విమర్శించిన మీరు, ఈరోజు అదే బాటలో ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఈ విషయం మీద ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించు కోవాలన్నారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయం కోసం అర్జీలు పెట్టినా స్పందించని అధికారులు, అధికార పార్టీ కార్యాలయానికి అంటేనే జిఓ తీసుకువచ్చి నూనెపల్లెలోని మార్కెట్ యార్డు భూములను తీసుకోవడం దుర్మార్గమని వారు ఆరోపించారు. మార్కెట్ యార్డ్ భూములకు సంబంధించి గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామానికి చెందిన రైతు ఇప్పటికే కోర్టును ఆశ్రయించారని, నూనెపల్లె గ్రామానికి చెందిన భూమిని ఎలా తీసుకుంటారని వారు నిలదీశారు. ఇటీవలే చాబోలు, రైతునగరం వంటి గ్రామాల్లోనూ నాయకులు ప్రభుత్వ భూములను ఆక్రమించారని విమర్శించారు. పార్టీ కార్యాలయాల కోసం జీఓలు తెచ్చుకోవడంలో ఉన్న ఉత్సాహం పేదల ఇళ్ల స్థలాలపై ఎందుకు లేదని ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, గత ప్రభుత్వంలో గుర్తించిన వేల మంది ఇళ్లు లేని పేదలను నేటికీ పట్టించుకోలేదన్నారు. ఎన్నికల హామీలో ఇచ్చిన 2 సెంట్ల స్థలం, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల సాయం ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. గత నెలలో పట్టణ పేదల కోసం మంత్రి ఫరూక్ కార్యాలయాన్ని ముట్టడించామని గుర్తు చేస్తూ, వెంటనే పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, లేని పక్షంలో నిరుపేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ?ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జి. నాగరాముడు, జిల్లా సమితి సభ్యుడు డి. శ్రీనివాసులు, జి. లక్ష్మీదేవి, భూమని శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నీటి భద్రత ను ప్రతి ఒక్కరు చేపట్టాలి... ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర...!!

**మచిలీపట్నం:( ఏప్రిల్ 6,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** నీటిని భద్రపరచుకొని రాబోయే రోజుల్లో త్రాగునీరు, సాగునీటి అవసరాలకు పొదుపుగా ఉపయోగించుకోవాల్సిన బాధ్యత సాగునీటి సంఘాలు, ప్రజలపై ఉందని రాష్ట్ర గనులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.సోమవారం ఉదయం మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణలతో కలిసి మచిలీపట్నం మండలంలోని పొట్లపాలెం గ్రామపంచాయతీలోని కొత్తపూడి గ్రామంలోనీ చెరువులో పూడికతీత పనులను ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రివర్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి అనంతపురం జిల్లాలో ప్రారంభించారన్నారు.ప్రతి వర్షపు నీటి బొట్టును వృధా కాకుండా చెరువుల్లో నింపుకొని పొదుపుగా సాగునీటికి, తాగునీటికి ఉపయోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఇందుకోసం 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని చెరువులను గుర్తించి అందులో పూడిక తీత పనులను చేపట్టాలన్నారు. అంతేకాకుండా రైతులు సాగునీటి సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారికి సంపూర్ణ అవగాహన కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కృష్ణా, గోదావరి, తుంగభద్ర ఆనకట్టలు వాటి దిగువన ఉన్న పెద్దపెద్ద కాలువలు అన్నీ కూడా నీటి ప్రవాహం సజావుగా జరిగేలా శివారు ప్రాంతాలకు సాగునీరు అందేలా వాటిల్లోని పూడికను తొలగించాలన్నారు. ఆ విధంగా తమ ప్రభుత్వం వచ్చాక దాదాపు 640 టీఎంసీల నీటిని పెంచుకోగలిగేమన్నారు గతంలో భూగర్భ జలాల మట్టం సరాసరి 10.62 మీటర్లు కాగా నేడు 8.70 మీటర్లకు వచ్చిందన్నారు. ప్రస్తుతం చేపడుతున్న కొత్తపూడి గ్రామంలో 5 ఎకరాల్లో చెరువు ఉందని ఇందులో పూడిక తీసి నీటిని నింపుకుంటే భూగర్భ జలాలు బాగా పెరుగుతాయన్నారు. రాష్ట్రం మొత్తం సాగునీటికి 890 టీఎంసీలు, పరిశ్రమలకు 28 టీఎంసీలు, తాగునీటికి 150 టిఎంసిలు మొత్తం 1270 టీఎంసీలు నీరు అవసరం ఉందన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నదులను అనుసంధానం చేయడానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఈ ప్రాంతంలో 3 లక్షల మంది శ్రామికులకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు.165 కోట్ల రూపాయల మేరకు ఉపాధి పనులు జరిగాయన్నారు.అందులో 108 కోట్ల రూపాయలు సిమెంటు తదితర మెటీరియల్ కంపోనెంట్ కింద ఖర్చు చేయడం జరిగిందన్నారు.వేసవి కాలంలో ఉపాధి పనులకు వచ్చే శ్రామికులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా మంచినీరు ఓఆర్ఎస్ మేడ వంటి ప్రాథమిక చికిత్స కిట్లను అందుబాటులో ఉంచామన్నారు.ఈ ప్రాంతంలో రహదారులు నిర్మించామని, ఉన్నాయని త్వరలో మురికి కాలువల నిర్మాణం కూడా చేపడతామన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ ప్రకృతిలో మనకు కొన్ని నెలలు మాత్రమే వర్షాలు కురిసి నీరు వస్తుందని వాటిని దాచుకొని అవసరాన్ని బట్టి పొదుపుగా వినియోగించుకోవాలన్నారు. చెరువుల్లో నీటిని నింపుకోవడం వల్ల చుట్టుపక్కల గ్రామాల్లో భూగర్భ జలాల మట్టం పెరుగుతుందన్నారు.చెరువుల్లో కూడిక తీయకపోవడంతో వర్షపు నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయి భూగర్భ జలాలు కూడా తగ్గిపోతున్నాయన్నారు.చెరువుల్లో పుష్కలంగా నీరు ఉంటే మనుషులకు, పశువులకు తాగడానికి అందరికీ ధైర్యంగా ఉంటుందన్నారు. చెరువుల్లో పూడిక తీసే కార్యక్రమాన్ని 100 రోజులపాటు చేపట్టనున్నామన్నారు. మొదట 10 రోజులు పూడికలు తీయవలసిన చెరువులను గుర్తించాలన్నారు. గుర్తించిన చెరువుల్లో పూడిక తీసే పనుల ద్వారా శ్రామికులకు ఉపాధి లభించి ఆదాయం కూడా వస్తుందన్నారు.పంట కాలువల్లో కూడా మట్టి పేరుకుపోయి నీరు సరిగా ప్రవహించక శివారు ప్రాంతాలకు సాగునీరు అందని పరిస్థితి ఉందన్నారు. అందువలన పంట కాలువల్లో కూడా పూడిక తీసే కార్యక్రమాన్నిచేపడుతున్నామన్నారు. చెరువుల్లో నీటిని నింపుకోవడం వల్ల బోరు బావుల్లో కూడా భూగర్భ జలాలు పెరుగుతున్నాయన్నారు.సాగునీటి సంఘాల ప్రతినిధులు రైతులు కూర్చొని సంవత్సరం పొడుగునా సాగునీరు ఉండే విధంగా ఏం చేస్తే బాగుంటుందో పనులను



గుర్తించి జాబితా తయారు చేయాలన్నారు.ఇదే విధానంలో అన్నమయ్య జిల్లాలో అమలుపరిస్తే మంచి ఫలితాలు వచ్చాయని దీంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్నిచోట్ల ఈ పద్ధతిని అనుసరించాలని సూచించిందన్నారు.ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని నీటిని నిలువ చేసుకొని శుద్ధిచేసి పొదుపుగా ప్రతి ఇంటికి సరఫరా చేయాలన్నారు.పంట కాలువల ద్వారా శివారు ప్రాంతాలకు కూడా సాగునీరు అందించే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకోసం కొత్తగా అంచనాలు రూపొందించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఇందు కోసం ఉపరితల జలాశయాల ద్వారా అన్ని ప్రాంతాలకు నీటిని సరఫరా చేయవలసి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డ్వామా వీడి శివప్రసాద్, జలవనరుల శాఖ ఎస్ఇ గుణకర్, భూగర్భ జల శాఖ డిడి బిందు శ్రీ, జలవనరుల శాఖ ఈ ఈ రవికిరణ్, డి ఈఈ అపర్ణ,, ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ సుధాకర్, ఏఈ సుగుణ, తహసిల్దారు నాగభూషణం, డిప్యూటీ ఎంపీడీవో బాలకృష్ణ రావు, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ జిల్లా నీటి సంఘాల అధ్యక్షులు దేవన బోయిన వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ గణేష్, గూడూరు డిసి చైర్మన్ పోతన స్వామి, బందరు డిసి చైర్మన్ తూమాటి వెంకయ్య, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, స్థానిక నాయకులు లంకే శేషగిరిరావు పలువురు రైతు సంఘాల నాయకులు, రైతులు గ్రామస్తులు, శ్రామికులు పాల్గొన్నారు.

# మతం మారినా సామాజిక వివక్ష మారదు.. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

**- బొంతు రవితేజ**

**దళిత క్రైస్తవుల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పును అడ్డం పెట్టుకుని ప్రజలను భయాందోళనకు గురిచేయడం సరికాదని రవితేజ పేర్కొన్నారు.**

**ఆర్టికల్ 341 ప్రస్తావన కేవలం గతంలో వెలువడిన రాష్ట్రపతి ఉత్తర్వుల వల్లే ఈ అడ్డంకులు ఏర్పడ్డాయని, అవి రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15లకు విరుద్ధమని తెలిపారు.**

**(జీలుగుమిల్లి/ ప్రజాజ్యోతి)**

దళిత క్రైస్తవుల రిజర్వేషన్ల అంశంపై ఇటీవల సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును సాకుగా చూపుతూ కొందరు వ్యక్తులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, దళిత వర్గాల్లో అనవసర భయాందోళనలు సృష్టిస్తున్నారని జీలుగుమిల్లి పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ బొంతు రవితేజ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో వాస్తవాలను గ్రహించాలని ఆయన కోరారు.

**రాజ్యాంగ విరుద్ధమైన ఉత్తర్వులు**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు ఇవ్వకూడదని రాజ్యాంగంలో ఎక్కడా రాసి లేదని స్పష్టం చేశారు. అసలు రాజ్యాంగం మతాల ప్రాతిపదికన రిజర్వేషన్లను వ్యతిరేకించలేదని ఆయన గుర్తు చేశారు.

**ఆర్టికల్ 341 వివాదం:**

దళిత క్రైస్తవుల రిజర్వేషన్లకు అడ్డంకిగా మారిన అంశం కేవలం అప్పటి రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వులు మాత్రమేనని రవితేజ పేర్కొన్నారు.

**ప్రాథమిక హక్కుల ఉల్లంఘన:**

ఈ ఉత్తర్వులు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14 (సమానత్వపు హక్కు), ఆర్టికల్ 15 (వివక్షకు వ్యతిరేక హక్కు) కు పూర్తి విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు.

**పార్లమెంట్ సవరణ చేయాలి**

బౌద్ధులకు మరియు సిక్కులకు ఏ విధంగానైతే రిజర్వేషన్లు కల్పించారో, అదే రీతిలో దళిత క్రైస్తవులకు కూడా వారి హక్కులను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. "రాజ్యాంగ విరుద్ధంగా ఉన్న పాత ఉత్తర్వులను పార్లమెంట్ వెంటనే సవరించాలి. దళిత క్రైస్తవుల సామాజిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని వారికి రిజర్వేషన్లు కొనసాగించాలి."



**బొంతు రవితేజ, మాజీ ఉప సర్పంచ్**

దళిత క్రైస్తవుల హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా ఉండాలని, దుష్ప్రచారాలను నమ్మవద్దని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## డ్రెడ్జింగ్ ద్వారా ఇసుక తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు ఇరిగేషన్ ఏఈ మణికంఠ

**తాళ్లపూడి,ఏప్రియల్ 6, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలంలో ఉన్న పలు బోట్ మెన్ సొసైటీ ఇసుక ర్యాంపులలో పగలు గాని రాత్రి వేళల్లో గానీ డ్రెడ్జింగ్ చేసి ఇసుక అక్రమ తవ్వకాలు జరిపినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. మణికంఠ రాజు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాళ్లపూడి మండల పరిధిలో ఉన్న బోట్ మెన్ సొసైటీ ర్యాంపులలో ఇసుక అక్రమ తవ్వకాలు జరిపినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రాత్రి వేళల్లో నిఘా పెట్టడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు

## డ్రెజ్జర్ల ను ఉపయోగించి అక్రమంగా సాగిస్తున్న ఇసుక తవ్వకాలను అరికట్టాలి కురసాల సతీష్



**తాళ్లపూడి, ఏప్రియల్ 6, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలంలో ఉన్న పలు బోట్ మెన్ సొసైటీ ఇసుక ర్యాంపులకు సంబంధించి శనివారం రాత్రి వేళల్లో ఇసుక రీచ్ లలో డ్రెడ్జింగ్ జరిగినట్లు గుర్తించి స్థానిక తహసీల్దార్, మరియు అసిస్టెంట్ ఇంజనీర్ (పిడబ్ల్యుడి) ఇరిగేషన్, కొవ్వూరు శాఖ అధికారులకు తెలియ జేయడం జరిగిందని వేగేశ్వరపురం గ్రామ నివాసి కురసాల వెంకట సత్యనారాయణ సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోట్ మెన్ సొసైటీలలో కార్మికులతో పడవలు పని చెయ్యాలి కానీ, ఆయా ప్రదేశాలలో ప్రొక్లైనర్లు మరియు డ్రెడ్జర్లు ఎందుకు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాస్తమయం నుండి సూర్యోదయం వరకు డ్రెజ్జర్లు మరియు పెద్ద బోట్ల తో గోదావరిని గుల్ల చేసేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆయా రీచ్ ల పరిధిలో డ్రెడ్జర్ల ను స్వాధీనం చేసుకోవాలని అధికారులు చర్యలు తీసుకోవాలని తెలియపరచడం జరిగిందని అన్నారు. అలా జరగని పక్షంలో డ్రెజ్జర్ ఫోటో లు వీడియోలు హైకోర్టు కు సమర్పిస్తానని కురసాల సతీష్ అన్నారు.

## ఘనంగా బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి.**గొల్లప్రోలు లో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, పార్టీ జెండా ఎగరవేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు మధు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి ఎదగటం గర్వకారణం అని ఆయన తెలిపారు. కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేసి పార్టీ అభివృద్ధికి దోహదపడాలన్నారు. 47వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం సందర్భంగా,47 సంవత్సరంలో అడుగు పెడుతూ,కేక్ కోసి,స్వీట్లు పంచుతూ, పార్టీ ఆవిర్భావం గురించి, బిజెపి నాయకులు మాట్లాడుతూ,6ఏప్రిల్1980సంవత్సరం, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ చేతులు మీదుగా స్థాపించిన, తరువాత వాజపేయి , అద్వానీ , ఇప్పుడు నరేంద్రమోదీ , బిజెపి ప్రపంచంలో అతి పెద్ద బిజెపి పార్టీ, బిజెపి పార్టీ చేసిన సంక్షేమ పథకాలు, గురించి, దేశానికి చేసిన సేవలు, గురించి,అయోధ్య కేదారనాద్,వారాణసి, దేవాలయాలు అభివృద్ధి గురించి, పార్టీ చేసిన అనేక సేవలు గురించి చర్చించికోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మలిరెడి నారాయణరావు, కర్రి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి లు చీపూరి భాస్కరరావు,ఆదుమళ్ళ కళ్యాణ్, ఉపాధ్యక్షులు దొడ్డిపట్ల జితేంద్ర, మేడసాని కామరాజు,కార్యదర్శి లు వియ్యపు రాములు, పోతుల వీరస్వామి,కొత్తెం నాగేశ్వరరావు, తంగెల్ల బాబురావు, ముడదా మార్తమ్మ, ఈపు వెంకరమణ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బి జె పి ఆవిర్భావ దినోత్సవం



**కాట్రేనికోన, ప్రజాజ్యోతి** డా బీ ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరం మండలం సిహెచ్ గున్నేపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.మన ఊరు మన జెండా కార్యక్రమం లో భాగంగా భారతీయ జనతా పార్టీ జెండా ను జిల్లా కోశాధికారి గ్రంధి నానాజీ సోమవారం ఆవిష్కరించారు.ముందు గా నూతనంగా నిర్మించిన జెండా స్తూపాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థూపం పాలక్ గొలకోటివెంకటరెడ్డి, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు మూర్తి రాజు, మండలాధ్యక్షులు చప్పిడి శ్రీ దుర్గ, మట్ట శివకుమార్, దంగుడు బియ్యం శ్రీనివాసరావు,మట్టా సూరిబాబు, కోటా సత్య ప్రసాద్, గాలి దేవర వెంకట రమణమూర్తి, కొయ్యల దుర్గారావు, గనిశెట్టి శ్రీనివాసరావు, కొత్త లంక సురేష్, జనిపల్లి శ్రీనివాసరావు,పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బుట్టాయగూడెం ఎస్సైగా చెన్నారావు



**బుట్టాయగూడెం ఏప్రియల్ 06 (ప్రజాజ్యోతి):-** బుట్టాయగూడెం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా పి చెన్నారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా బుట్టాయగూడెంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు.ప్రజలు సిబ్బంది సహకారంతో అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్ట వేస్తానని ఆయన తెలిపారు.

# గువ్వలచెరువు బస్టాండ్లో హైవే రోడ్డుపై విచ్చలవిడిగా తిరుగుతున్న ఆవులను గోశాలకు తరలిస్తున్న ఎస్సై శివకుమార్





**రామాపురం ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి** కర్నూలు –చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వలచెరువు బస్టాండు మరియు హైవే రోడ్డు పరిసర ప్రాంతంలోని గత కొన్ని నెలలుగా రోడ్లపై విచ్చలవిడిగా ఆవుల మందలు తిరుగుతూ వాహనదారులను గాయపరుస్తూ భయ ప్రాంతాలకు గురి చేస్తున్నాయని పశువుల యజమానులకు చెప్పిన సమావేశాలు నిర్వహించిన పట్టించుకోకపోవడంతో సోమవారం సాయంత్రం ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నాలుగు దూడలు ఒక ఆవును గువ్వల చెరువు ఘాటు రోడ్డు లోని ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో ఉన్న గోశాలకు తరలించినట్టు ఎస్సై శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ ఈ జాతీయ రహదారిలోని గువ్వలచెరువు ప్రాంతంలో పశువుల యజమానులు ఎన్నిసార్లు సమావేశాలు పెట్టి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని వారితో హెచ్చరించిన వారు పట్టించుకోలేదు పట్టించుకోలేదని ఆయన అన్నారు. ఈ పశువులు హైవే కి రోడ్డు అడ్డంగా రావడంతో పలువురు గాయాలతోనూ మరికొందరు వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్న ఆవులను ఆవుల యజమానులు భద్రపరచుకోవాలని విచ్చల విడిగా హైవే రోడ్డు పైకి పంపకూడదని ఆయన అన్నారు.







**(ప్రజా జ్యోతి) కాకినాడ జిల్లా ప్రతినిధి. బోర శివారెడ్డి.** పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ వంగా గీతావిశ్వనాథ్ ఆధ్వర్యంలో జగన్ ప్రభుత్వం హయాంలో ఇచ్చిన పేదల ఇళ్ల స్థలాలు మసీదు మాన్యం వేరొక నాయకులకు కట్టబెట్టడంపై ధ్వజమెత్తిన ప్రజా మద్దతుతో మసీదు మాన్యం నుండి మహిళలతో ర్యాలీగా వెళ్లి పట్టణంలోని పా డాకార్యాలయంలో పిడి ఆఫీసర్ శివరామ్ ప్రసాద్ కు ప్రజల మద్దతుతో వినతి పత్రం అందజేత. ఈ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ ఇంచార్జ్ వంగా గీతావిశ్వనాథ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన పేదల ఇళ్ల స్థలాలను వేరొక నాయకులకు బుజ్జగించే పనిగా వారికి ద్వారాదత్తం చేయడం ఎక్కడో కాకినాడలో కట్టే కాలేజీ పిఠాపురంలో కట్టించడం ఎంతవరకు న్యాయం ఇదేనా మీరు ప్రజలకు చేసే న్యాయమా లేదా అన్యాయమా అన్నదే మీరే సరిచూసుకోవాలని,

**రైతులకు వరం.. నవధాన్యాల విత్తన కిట్లు!**

అలాగే నర్సింగపురం వేరొక ప్రాంతాల్లో ఇచ్చిన సుమారు 20 ఎకరాల ఇళ్ల స్థలాలను కూడా వేరే వారికి ఇచ్చేయడం సరికాదని ఎప్పటికైనా పిఠాపురంలో ఏం జరుగుతుందో తెలుసుకుని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిజంగా మీకు తెలిస్తే ఇలా చేయనివ్వరు కాబట్టి ఎప్పటికైనా ప్రజలకు లబ్ధి జరిగే పనులకు శ్రీకారం చుట్టాలి కానీ ఇటువంటి భూముల ను దారా దత్తం చేయడం సరికాదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కాకినాడ జిల్లా మహిళా అధ్యక్షురాలు వర్ధినిడి సుజాత, వైసీపీ మహిళా లీడర్లు, టౌన్ అధ్యక్షులు రావుల మాధవరావు, వైసిపి నాయకుల కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రియమైన నాయకులు, కార్యకర్తలు, నా సోదర సోదరీమణులారా...



ఈ పవిత్రమైన రోజు మనందరికీ గర్వకారణం.
మన గొప్ప పార్టీ అయిన భారతీయ జనతా పార్టీ జండాను ఆవిష్కరించడం ఒక గౌరవం మాత్రమే కాదు... ఒక బాధ్యత కూడా. ఈ జెండా కేవలం ఒక రంగుల కలయిక కాదు...
ఇది దేశభక్తి, త్యాగం, సేవలకు ప్రతీక.
కాషాయం రంగు -- త్యాగం, ధైర్యం
ఆకుపచ్చ రంగు -- అభివృద్ధి, శాంతి
కమలం గుర్తు -- పవిత్రత, ప్రగతి, భారత సంస్కృతి
ఈ జెండా మనకు ఒక సందేశం ఇస్తుంది --
"ప్రతి క్షణం దేశం కోసం పని చేయాలి"
మనకు మార్గదర్శకులు అయిన
పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గారి అంత్యోదయ సిద్ధాంతం,అటల్ బిహారి వాజపేయి గారి విలువలు,
మనకు ప్రేరణగా నిలుస్తున్నాయి.
ఈ రోజు నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది.
ప్రతి పేదవాడికి న్యాయం, ప్రతి యువకుడికి అవకాశం --
– ఇదే మన సంకల్పం.
మనం ఈ రోజు ఒక ప్రతిజ్ఞ చేద్దాం:
జెండా గౌరవాన్ని కాపాడుతాం
పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం
సమాజ సేవలో ముందుంటాం జెండా ఎగరడం అంటే కేవలం కార్యక్రమం కాదు...మన హృదయంలో దేశభక్తిని ఎగరేయడం."జెండా ఎగురుతుంటే... మన గర్వం ఎగురుతుంది!"చివరగా...
దేశం కోసం -- ప్రజల కోసం -- పార్టీ కోసం
మనమందరం ఒకటిగా ముందుకు సాగుదాం.
జై హింద్!
జై భారత్!
జై బీజేపీ!

# గోదావరి వరదలతో ఇబ్బందులు

**ప్యాకేజీ కోసం గ్రామస్తుల వినతి**



**కూనవరం ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి) :** పోలవరం జిల్లా కూనవరం మండలం చిన్నర్కూర్ పంచాయతీ శ్రీరాంపురం గ్రామస్తులు ప్రతి సంవత్సరం గోదావరి వరదల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటూ తమ గ్రామాన్ని మొదటి జాబితాలో చేర్చి ప్యాకేజీ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. గ్రామానికి పునరావాస ప్యాకేజీ కల్పించడంతో పాటు, కూనవరం మండలంలోని ముంపుకు గురవుతున్న అన్ని గ్రామాల్లో ఉన్న అసైన్మెంట్ భూములకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని వారు కోరారు. గతంలో భూముల సర్వే నిర్వహించి గ్రామ సభలు నిర్వహించినప్పటికీ ఇప్పటికీ నష్టపరిహారం అందలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ధవలేశ్వరం ప్రాజెక్టు అడ్మిట్ ఆఫీసర్ అభిషేక్‌కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఆయన ప్రస్తుతం 41.5 స్థాయి పనులు కొనసాగుతున్నాయని, రెండవ జాబితాలో శ్రీరాంపురం గ్రామాన్ని చేర్చేందుకు చింతూరు ఐటిడిఏ పీఓతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జడ్పిటిసి గుజ్జా విజయబాబు, మాజీ సర్పంచ్ సున్నం అభిరామ్, కుడియం శ్రీను, కుడియం వెంకయ్య, కుడియం కామరాజు, కుడియం ఇరమరాజు తదితర ప్రజాప్రతినిధులు, శ్రీరాంపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిల్లల కోసం పచ్చని పార్క్ బాలవనానికి ఘన ప్రారంభం



**బాపట్ల ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పట్టణాల్లో చిన్నారుల ఆటవిడుపు, ప్రజల ఆరోగ్యకర జీవనానికి అనుకూల వాతావరణం కల్పించడంలో పార్కులు ముఖ్య పాత్ర పోషిస్తాయని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. సోమవారం ఉదయం బాపట్ల మున్సిపల్ పరిధిలోని ప్యాడిసన్ పేటలో, బాపట్ల గుంటూరు రహదారి ఫ్లైఓవర్ (ఆర్ ఓ బి) కింద ఏర్పాటు చేసిన బాలవనం పిల్లల పార్కును మంత్రి కొలుసు పార్థసారథి స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు, ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్‌తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పిల్లలకు సురక్షితమైన ఆటస్థలాలు కల్పించడం ఎంతో అవసరమని, ఇటువంటి పార్కులు చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని అన్నారు. నడక మార్గాలు, పచ్చదనం, విశ్రాంతి వాతావరణంతో బాలవనాన్ని అభివృద్ధి చేయడం ద్వారా పట్టణ ప్రజలకు వినోదం, ఆరోగ్యం రెండూ అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాభివృద్ధిలో భాగంగా ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పార్కులో ఏర్పాటు చేసిన 9 స్తంభాలను నవగ్రహాలకు అనుసంధానించి ప్రత్యేకంగా రూపకల్పన చేసిన విషయాన్ని మంత్రి గారికి వివరించారు. అంతకుముందు మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్ కలిసి మొక్కలు నాటి హరిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ పి. గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ్ రెడ్డి, తహశీల్దార్ షేక్ సలీమా, ఎంపీడీవో బాబురావు, మున్సిపల్ మరియు సచివాలయ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఈదురుగాలులకు నెలకూలిన వృక్షాలు

**– తెగిపడిన వైర్లతో విద్యుత్ సరఫరాకు అంతరాయం**

**– సిబ్బంది తో మరమ్మత్తులు చేయించిన విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ ,ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసిన ఎస్. ఐ సత్యన్నారాయణ**

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** సోమవారం నాడు ఈదురుగాలులతో కూడిన వర్షానికి పొందూరు మండలంలో పలు చోట్ల వృక్షాలు నేలకూలాయి. దీంతో విద్యుత్ వైర్లపై వృక్షాలు పడటంతో విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. ఈ మేరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. లోలుగు జంక్షన్ వద్ద పెద్ద వృక్షం వైర్లపై పడటంతో క్రెయిన్ సహాయంతో మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ సమక్షంలో మరమ్మత్తులు చేశారు. వీటితోపాటు మండలంలో పలు చోట్ల తెగిపడిన వైర్లను తొలగించి కొత్త వైర్లను ఏర్పాటు చేస్తున్నట్లు సుధీర్ తెలిపారు. ఏ.ఈ తో పాటు ఎస్. ఐ సత్యన్నారాయణ తన సిబ్బందితో చిలకపాలెం టు పొందూరు రోడ్లో కృష్ణాపురం, రెడ్డిపేట ,లోలుగు ఎస్సీ కాలనీ జంక్షన్, నందివాడ ,నరసాపురం ,అన్నం పేట జంక్షన్లో వద్ద రోడ్లమీద పడిపోగా వాటిని స్థానికులు సహాయంతో జెసిబి ట్రాక్టర్లు సహాయంతో రోడ్డు పై పడిన చెట్లను



తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.

## బనగానపల్లె నియోజకవర్గంలోని బనగానపల్లె మండలం రామతీర్థం గ్రామంలో చెరువు దగ్గర నిర్వహించిన "జలధార - నీటి భద్రత" కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు






**బనగానపల్లె ప్రతినిది ప్రజాజ్యోతి ఎప్రిల్ = 6** ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంట్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీపీ అంబాల రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఇది నీటి భద్రత కోసం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న బృహత్తర యజ్ఞం అన్నారు పరిగెత్తే నీటిని నిలబెట్టాలి, నిలబడిన నీటిని నిల్వ చేయాలి, జలాశయాలు నింపేందుకు ప్రయత్నించాలి అన్నారు.ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టేలా చూడాలని చంద్రబాబు స్పష్టంచేశారు "రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ నీటి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించేలా కార్యాచరణ ఉండాలని అన్నారు ప్రతి నీటి చుక్కనూ సంరక్షించడం, ప్రతి ఎకరాకూ నీరందించడం, ప్రతి రైతుకూ భరోసా ఇవ్వడమే ఈ కార్యక్రమం అన్నారు గ్రామ పంచాయతీల భాగస్వామ్యంతో సాగునీటి సంఘాలు డ్రైవింగ్ ఫోర్సుగా ఉండాలి నీరు మనందరికీ సర్వస్వం... దానిని సంరక్షించుకోవడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టాం. నీటి భద్రత కోసమే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారు ఉన్నారు

**ఈ కార్యక్రమంలో:**

అంబాల రామకృష్ణా రెడ్డి, బనగానపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, గ్రామ టీడీపీ నాయకుడు తలారి మద్దిలేటి, ప్రభుత్వ అధికారులు, రైతులు, మండల నాయకులు, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది

## అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య



**కంబదూరు, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) న్యూస్** కంబదూరు మండల పరిధిలోని కుర్లపల్లి గ్రామానికి చెందిన యువరైతు నగేష్ (26) తన తోటలోనే ఆదివారం రాత్రి ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగు చూసింది ఎస్ఐ లోకేష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు గత రెండు మూడు సంవత్సరాల నుండి తోటలో సాగు చేసిన పంటలు చేతికి అందకపోవడంతో చేసిన అప్పులు ఒడ్డికి వడ్డీ అధికమవడం వలన అప్పుల ఒత్తిడి ఉన్నందున ఆ అప్పులు ఎలా తీర్చాలో దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ కుమార్ తెలిపారు. మృతుడికి భార్య ఒక కుమార్తె ఉన్నారు.

## పెనుమదం లో వైభవంగా జరిగిన బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**పాలకొల్లు ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం.ఏప్రియల్ 6.** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోడూరు మండలం పెనుమదంలో సోమవారం బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలను బిజెపి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. బిజెపి పతాకాన్ని పాలకొల్లు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి పద్మారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 సంవత్సరాలుగా దేశమంతా ఎంతో అభివృద్ధి చెందిన బిజెపి కేంద్రం లో పలు రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనలో దేశ ప్రజల మన్ననలు పొందినదన్నారు. ప్రధానమంత్రి మోడీ ఇండియాను అగ్రరాజ్యాలలో ఒకటిగా తయారుచేశారన్నారు. ప్రధానమంత్రి మోడీ సారిథ్యంలో బిజెపి అన్ని రాష్ట్రాల్లోనూ అధికారం చేపడుతుందన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు పోడూరు మండలం బిజెపి ఇన్చార్జ్ జక్కంపూడి కుమార్ స్థానిక నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**మన ఊరు -- మన జెండా కార్యక్రమంతో**

**గ్రామాల్లో పతాక ఆవిష్కరణలు**



**కూనవరం, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** కూనవరం మండలం టేకులబోరు ప్రధాన రహదారి కూడలిలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు కరక పవన్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్డీఏ భాగస్వామ్యంతో బీజేపీ ప్రభుత్వం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పరిపాలన సాగిస్తోందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం దేశ విదేశాల్లో ప్రజాదరణ పొందిందని తెలిపారు. "ప్రజల కోసం పనిచేయాలి" అనే సంకల్పంతో ప్రతి గ్రామంలో "మన ఊరు – – మన జెండా" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా కూనవరం మండలంలోని టేకులబోరు, కాచవరం, పొట్లవాయిగూడెం, పెద్ద ఆర్కూర్ గ్రామాల్లో పతాక ఆవిష్కరణలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో పార్టీ దిమ్మ ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అలాగే ప్రభుత్వ పథకాలను అర్హులకు చేరవేయడం, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, విద్యార్థులకు "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని చేరువ చేసి జాతీయ చైతన్యం పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం వెంకయ్య, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సోయం సుధారాణి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు లంబు సురేష్, బి.వి.ఎస్. నారాయణ, రామ్ దారి, గీదా శ్రీనివాసరావు, కొవ్వాల రాజా, చూడబోయిన వెంకన్న, పునుగుపాటి ఎస్. కుమార్, చిచ్చడి నారాయణ, మినప శ్రీను తదితరులు హాజరయ్యారు.

# నీటి భద్రతపై సాగునీటి సంఘాలు బాధ్యతగా పనిచేయాలి

**-కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**

**(ప్రజా జ్యోతి) బోర శివారెడ్డి.గొల్లప్రోలు** రైతులకు సాగు నీటి కొరత లేకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం నీటి భద్రత, సాగునీటి సంఘాల బాధ్యత అనే అంశంపై సాగునీటి సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి విచ్చేశారు.ఈ సమావేశంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతు సమస్యలపై ఎటువంటి సమీక్షా సమావేశం నిర్వహించలేదన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామస్థాయి నుండి అధికారులు రైతులతో సమావేశాలు నిర్వహించి సమస్యలు తెలుసుకునే విధంగా ప్రణాళికలు రూపొందించిందన్నారు.వచ్చే వ్యవసాయ సీజన్లో సాగునీటి సమస్య లేకుండా ఉండే విధంగా ప్రస్తుత వేసవిలో చెరువులను అభివృద్ధి చేసి నీరు నిల్వ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.100 రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి పది రోజులు అభివృద్ధి చేయవలసిన చెరువులను గుర్తించడం జరుగుతుందన్నారు.కాకినాడ జిల్లాలో 733 చెరువులు, పిఠాపురం నియోజకవర్గంలో 45 చెరువులు ఉన్నాయని తెలిపారు. నీటి మార్గాలతో పాటు అధికారులు ఒక చెరువు నిండిన తర్వాత మరో చెరువుకు నీటిని మళ్ళించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా సాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతుల శ్రేయస్సు ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించిందని అన్నారు. ముందుగా అధికారులు రైతులతో మాట్లాడి చెరువుల అభివృద్ధిపై ప్రణాళికను రూపొందించాలని సూచించారు. పిఠాపురంకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా ఉన్నందువల్ల నిధుల కొరత లేదని రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలోనూ జరగని విధంగా పిఠాపురంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎంపీ తంగళ్ళ తెలిపారు.20 సంవత్సరాలలో జరగవలసిన అభివృద్ధిని ఏడాదిన్నరలోనే పవన్ పిఠాపురం నియోజకవర్గంలో చేసి చూపించారన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానాన్ని పవన్ బలంగా కోరుకుంటున్నారని ఇందుకు అనుగుణంగా ఒకవైపు వేల కోట్ల రూపాయలతో పరిశ్రమలు తీసుకురావడంతో పాటు మరోవైపు పర్యావరణ పరిరక్షణకు అలివ్ రీడ్స్, తాబేలు గుడ్లు సంరక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో గోదావరి ఈస్ట్రన్ డెల్టా ఛైర్మన్ మురాలశెట్టి



సునీల్ కుమార్,ఏలేరు ప్రాజెక్టు వైస్ చైర్మన్ ఊటా నానిబాబు, పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకుడు కడారి తమ్మయ్య నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాస్,జనసేన నాయకులు, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు బత్తిన యేసు బాబు,బలిరెడ్డి గంగబాబు, బసా చిట్టిబాబు,పర్ల రాజా,పట్టణ టిడిపి అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు,వినుకొండ అమ్మాజీ, మొగలి రాజా నాయుడు,మొగలి రాజా,ఇరిగేషన్ ఇఇ శేషగిరిరావు, తహసీల్దార్ రామ్ కుమార్, పిఠాపురం ఎంపీడీవో స్వప్న, పలువురు నీటి సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నియోజక వర్గాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న కలలు నెరవేరుతున్నందుకు ఆనందంగా ఉంది

**రామాపురం మండలం కల్పనాయుని చెరువు గ్రామం మూలపల్లె లో నిర్వహిస్తున్న శ్రీ హనుమత్సమేత సీతా రామ లక్ష్మణ గణపతి విగ్రహ కలశ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి**

**రామాపురం ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి** రామాపురం మండలం కల్పనాయుని చెరువు గ్రామం మూలపల్లె లో నిర్వహిస్తున్న శ్రీ హనుమత్సమేత సీతా రామ లక్ష్మణ గణపతి విగ్రహ కలశ ప్రతిష్టా మహోత్సవంలో భాగంగా సోమవారం నాడు ప్రారంభమైన పూజలలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి స్థానిక గ్రామ ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికి ఆయన చేత ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. ఈ సంధర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజక వర్గాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చాలన్న కలలు నెరవేరుతుండడం ఆనందంగా ఉందన్నారు. గత జగన్ ప్రభుత్వంలో రాయచోటి నియోజక వర్గంలో టిటిడి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 76 ఆలయాలను ముంజూరు చేయించడం జరిగిందన్నారు.సి జి ఎఫ్ నిధుల ద్వారా రామాపురం మండలం సుద్దమల్ల గ్రామం ఓబుల్





రెడ్డిగారిపల్లె లో శ్రీరామదూత అభయ హస్త ఆలయానికి రూ 24 లక్షలు,సుద్దమల్ల గ్రామం చింతల వాండ్లపల్లె లోని కోదండ రామాలయం పునఃనిర్మాణానికి రూ 20 లక్షలు, నల్లగుట్టపల్లెలోని రామాలయం నిర్మాణానికి రూ 40 లక్షలు, కల్పనాయుని చెరువు హరిజనవాడ రామాలయం నిర్మాణానికి రూ 20 లక్షలు,మూలపల్లెలో రామాలయానికి రూ 20 లక్షలునిధులును మంజూరు చేయించామన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 11 ఆలయాలకు నిధులను మంజూరు చేయించిన విషయాలను ఆయన గుర్తు చేశారు. అలాగే ధూప దీప నైవేద్యం పథకం క్రింద పలు ఆలయాల అభివృద్ధికి కృషిచేశామన్నారు. శ్రీరాముని దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా జీవించాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.శ్రీకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి సత్కరించిన మూలపల్లె వాసులు కల్పనాయుని చెరువు గ్రామంలోని మూలపల్లెలో రామాలయ నిర్మాణానికి రూ 20 లక్షల నిధులను మంజూరు చేయించడం తో పాటు ఆలయ నిర్మాణంలో మీవంతు కృషి ,సహకారం అభినందనీయ మంటూ మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపి దుస్సాలువలుతో ఘనంగా సత్కరించారు.

# ప్రతి నీటి బొట్టును చెరువులలో నిల్వ ఉంచి రైతు సోదరులకు సాగు జలాలు అందించడమే ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు లక్ష్యం టీడీపీ నాయకుడు డా.మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

**అన్నమయ్య జిల్లాలో మొదలైన జలధార జలహారతి నీ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అనంతపురం జిల్లాలో ప్రారంభం**

**నీటి జలాలను సంరక్షించి వాటి ద్వారా రైతులకు ఉపయోగపడే విధంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సీఎం చంద్ర బాబు నాయుడు కు వివరించడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం**

**కలెక్టర్ కు అభినందనలు తెలిపిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి**

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో సుమారు వంద కోట్లతో రోడ్లు,డ్రైనేజీ,త్రాగు నీరు బోర్లు ఇతర కార్యక్రమాలు చేపట్టాం**

**రైతులకు ఉపయోగపడే చెరువులను గుర్తించి జిల్లా సంఘాలు,గ్రామ నాయకులు,మండల నాయకులు సమష్టిగా నిర్ణయాలు తీసుకొని అధికారుల ద్వారా చెరువులను పునరుద్ధరణ కోసం కృషి చేయాలి.టిడిపి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి**

**చిన్నమండెం ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి** రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం, కేశాపురం పంచాయతీ, రెడ్డివారి పల్లిలో జలధార..జలహారతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గారు మరియు





ఇరిగేషన్,డ్వామా జిల్లా అధికారులు తో పాటు జల సంఘాల నాయకులు, టీడీపీ మండల అధ్యక్షులు ముగి రెడ్డప్ప,టీడీపీ నాయకులుతో కలిసి పాల్గొన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరులు నియోజకవర్గం టీడీపీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి.ఈ సందర్భంగా ఉపాధి కూలీలు ,అధికారులు,టిడిపి నాయకులతో కలిసి ప్రారంభమైన పనులను డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి,కలెక్టర్ నిశాంత్ కుమార్ లు పరిశీలించారు.డాక్టర్ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు మంచి చేసే ప్రభుత్వం కుటమి ప్రభుత్వం అని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లు కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వారు వివరించారు.జలధార జలహారతి కార్యక్రమాన్ని 100 రోజుల్లో పూర్తి చేసి ప్రతి చెరువుకు మరమ్మతులు చేసి సాగు నీరు నింపేలా చర్యలు చేపడుతున్నామన్నారు.రాబోయే ఆగస్టు నాటికి అన్ని చెరువులలో పుష్కలంగా నీరు ఉంటేనే రైతు సోదరులు వ్యవసాయం చేసుకునే దానికి అవకాశం కల్పించాలని అధికారులకు సూచించారు.ఇప్పటికే వెలిగల్లు జలాశయం నీటి ద్వారా రామాపురం,లక్కిరెడ్డి పల్లి,గాలివీడు మండలాల్లో సుమారు 70 చెరువులకు నీటిని నింపి రైతులకు మొహాల్లో ఆనందం తీసుకువచ్చామన్నారు. సంబేపల్లి,చిన్న మండెం మండలంలో ఉన్నటువంటి చెరువులకు కూడా నీరు నింపేలా కృషి చేస్తున్నామన్నారు.చిన్న పెద్ద చెరువులు మరమ్మత్తులకు కావలసిన నిధులు కూడా మంజూరు చేయాలని కలెక్టర్ ను ఆయన కోరారు.

# అర్జీలకు వేగవంతమైన పరిష్కారం నిర్లక్ష్యంపై కఠిన చర్యలు

**పిజిఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులను గడువులోగా పరిష్కరించాలి జిల్లా ఎస్పీ**

**బాపట్ల ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను చట్టపరంగా విచారణ చేసి నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బాధితులకు తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులను ఎస్పీ స్వయంగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ప్రతి అర్జీపై చట్ట పరిధిలో సమగ్ర విచారణ జరిపి గడువులోగా పరిష్కరించాలని సూచించారు. పునరావృత ఫిర్యాదులు రాకుండా మూల కారణాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.నిర్ణీత గడువులో అర్జీలు పరిష్కరించని అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. బాధితుల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం పోలీసుల బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ఈ రోజు నిర్వహించిన కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక సమస్యలు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 49 ఫిర్యాదులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్సై లక్ష్మీరాజ్యం మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## భారతీయ జనతా పార్టీ ఘనంగా 47వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు.



**ప్రజాజ్యోతిరిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** ఈరోజు భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పాతపట్నం నియోజకవర్గం పెద్ద లక్ష్మీపురం పంచాయతీలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పెద్ద లక్ష్మీపురం గ్రామ ప్రజలతో మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా జండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పాల్గొన్నారు అనంతరం అతను మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే అది ఒక బీజేపీ పార్టీతోనే సాధ్యమని ప్రజలందరూ బిజెపి పార్టీ వెంట ఉండాలని ఆయన చెప్పడం జరిగింది అనంతరం మిఠాయిలు పంచడం జరిగింది.

## మహిళల భద్రత, గంజాయి నియంత్రణపై అవగాహన పెంచాలి

**కూనవరం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్పీ హేమంత్ సమీక్ష సమావేశం**




**కూనవరం, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):**చింతూరు ఏఎస్పీ బొడ్డు హేమంత్ సోమవారం కూనవరం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి కూనవరం మరియు వి.ఆర్.పురం మహిళా పోలీసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మహిళలకు సంబంధించిన చట్టాలు, భద్రతా చర్యలు మరియు గంజాయి నియంత్రణపై గ్రామస్థులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.గ్రామాల వారీగా పర్యటించి మహిళలకు అందుబాటులో ఉన్న చట్టాలు, సహాయ కేంద్రాల గురించి వివరించడంతో పాటు గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను ప్రజలకు తెలియజేయాలని ఆయన ఆదేశించారు. సమాజంలో మహిళలపై జరిగే నేరాలను తగ్గించేందుకు పోలీసుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎటపాక సీఐ ఎం. కన్నపరాజు, కూనవరం ఎస్ఐ, బి రామకృష్ణ. వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన తమ్మినేని చిరంజీవి నాగ్





**ఆమదాలవలస, ప్రజాజ్యోతి న్యూస్:** ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను వైయస్సార్ పార్టీ యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ పరామర్శించారు.ఆమదాలవలస మండలం రామచంద్రపురం మాజీ సర్పంచ్ ఇప్పిలి సూర్యారావు ఇటీవల మృతి చెందారు.కొత్తవలస గ్రామంలో వైఎస్ఆర్ పార్టీ కార్యకర్త గురుగుబెల్లి పెంటయ్య ఇటీవల మృతి చెందారు. అదే విధంగా సరుబుజ్జిలి మండలం మూల సవాలపురం పంచాయతీ పరిధిలోని వ్యాసులపేట గ్రామంలో బెండి అప్పల నరసింహులు ఇటీవల మృతి చెందగా ఆయా కుటుంబాలను సోమవారం చిరంజీవి నాగ్ పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబాలను వాదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాపట్ల అభివృద్ధికి లోకేష్ బూస్ట్ ఎమ్మెల్యేకు భరోసా



**బాపట్ల ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి సహకారం అందిస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, పార్లమెంటు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు కలిసి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఈ హామీ లభించింది.ఈ సందర్భంగా నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, భవిష్యత్ ప్రణాళికలపై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మంత్రికి సమగ్రంగా వివరించారు. బాపట్లలో పార్టీ బలోపేతం కోసం జరుగుతున్న కార్యక్రమాలు సానుకూల ఫలితాలు ఇస్తున్నాయని మంత్రి లోకేష్ అభినందించారు. ఇదే ఉత్సాహంతో క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. అభివృద్ధి--సంక్షేమ కార్యక్రమాలను సమన్వయంతో వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా పర్యాటక రంగంలో వేగంగా ఎదుగుతున్న సూర్యలంక ప్రాంతాన్ని రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.నియోజకవర్గంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరు విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని చెప్పారు.పార్టీ బలోపేతంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు సమాంతరంగా కొనసాగితేనే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. నాయకులు సమిష్టిగా పనిచేసి పార్టీ కేడర్‌ను బలపరచాలని సూచించారు.ఈ భేటీపై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ స్పందిస్తూ, బాపట్ల అభివృద్ధి అంశాలపై మంత్రికి వివరించగా ఆయన సానుకూలంగా స్పందించి సంపూర్ణ సహకారం అందిస్తానని భరోసా ఇవ్వడం సంతోషకరమని తెలిపారు.



## రాయవలస'లో ఏం జరిగింది?

రేసన్ ప్రొడక్షన్స్ తమ తొలి చిత్రమైన 'రాయవలస' ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది. ఊరి జీవితం, నిజ సంఘటనల ఆధారంగా మనసును తాకే కథతో గోపీ కృష్ణ జె నిర్మిస్తున్నారు. అమెరికా నుంచి వచ్చిన ఎన్ఆర్ఐ మహిళా దర్శకురాలు రాధిక ఒకే షెడ్యూల్‌లో చిత్రీకరణను పూర్తి చేశారు. కార్తిక్‌ని హీరోగా పరిచయం చేసి నవ యువ కథానాయ కుడుగా ఆవిష్కరించడం ప్రేక్షకులలో మంచి స్పందన తెచ్చింది. అమెరికాలో పెరిగిన కార్తిక్ సింగర్‌గా ఎన్నో వేదికలపై ప్రదర్శనలు ఇచ్చారు. సింగర్ మాత్రమే కాక, వెబ్ సిరీస్‌లు, షార్ట్ ఫిల్మ్స్, ఎన్నో ప్రైవేట్ ఆల్బమ్‌లలో నటించి, రైటర్, లిరిసిస్ట్, డ్యాన్సర్‌గా ప్రతిభ చాటారు. హీరో, టైటిల్‌ను విద్యార్థుల మధ్య ఒక కాలేజీలో గ్రాండ్‌గా లాంచ్ చేయడం, డెబ్యూ హీరో కార్తిక్ జయంతి పవర్‌ఫుల్, ఇంటెన్స్ లుక్‌తో ప్రజలు, సినీ ప్రముఖుల దృష్టిని వెంటనే ఆకర్షించింది. నిజ ఘటనల ఆధారంగా రూపొందిన ఈ చిత్రం ఒక రైస్‌మిల్ యజమాని రాజు జీవితం చుట్టూ తిరుగుతుంది. కుటుంబం, స్నేహితులు, గ్రామ పిల్లలతో సాగుతున్న అతని జీవితంలో హీరోయిన్ ప్రవేశం అనూహ్య మలుపులు తీసుకువస్తుంది. భావోద్వేగం, యాక్షన్, సంగీతంతో కంప్లీట్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనుంది అని మేకర్స్ అన్నారు.




## బ్లాక్ బస్టర్ టాక్‌తో 'రాకాస' ప్రభంజనం

**రెండు రోజుల్లోనే రూ. 10.30 కోట్ల వరల్డ్ వైడ్ వసూళ్లు!**

జీ స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి నిహారిక కొణిదెల 'రాకాస' చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీకి మానస శర్మ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 3న రిలీజ్ చేశారు. సినిమా సూపర్ హిట్ టాక్‌తో తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్‌సీస్‌లోనూ దూసుకెళ్తోంది. ఏపీ, తెలంగాణలో శ్రీలక్ష్మీ నరసింహా మూవీ మేకర్స్ బ్యానర్‌పై విడుదలైన చిత్రాన్ని ఓవర్‌సీస్‌లో అథర్వణ భద్రకాళి పిక్చర్స్ భారీ ఎత్తున రిలీజ్ అయ్యింది. డిఫరెంట్ ప్రమోషనల్ స్ట్రాటజీతో 'రాకాస' సినిమాపై అనౌన్స్‌మెంట్ నుంచే అంచనాలు ఏర్పడ్డాయి. రెండు రోజుల్లోనే సినిమా వరల్డ్ వైడ్‌గా రూ.10.30 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టటం విశేషం. శుక్ర, శనివారాల్లో సినిమాకు వచ్చిన రెస్పాన్స్ ఆదివారానికి డబుల్ అయ్యింది. 24 గంటల్లోనే 60 వేలకు పైగా టికెట్స్ సేల్ కావటం సినిమాపై ఉన్న పాజిటివ్ బజ్‌కు నిదర్శనమని ట్రేడ్ సర్కిల్స్ చెబుతున్నాయి. జీస్టూడియోస్ సమర్పణలో ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి నిహారిక కొణిదెల సినిమాను రూపొందించిన తీరు, డైరెక్టకర్ మానస శర్మ టేకింగ్ సహా ఇతర నటీనటులు, టెక్నీషియన్స్ పని తీరుని అందరూ అప్రిషియేట్ చేస్తున్నారు. నిర్మాతగా నిహారిక తన తొలి చిత్రం 'కమిటీ కుర్రోళ్లు'తో బ్లాక్ బస్టర్ సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో బ్లాక్ బస్టర్ హిట్‌ను సాధించి అందరి దృష్టిని ఆకర్షించారు. సంగీత్ శోభన్ కామెడీ టైమింగ్, నయన్ సారిక గ్లామర్, గెటప్ శ్రీను, బ్రహ్మాజీ తదితరులు ఎంటర్‌టైన్ చేసిన విధానం ప్రేక్షకుల మన్ననలు పొందుతున్నాయి.

## శక్తివంతమైన గోండ్ మహిళగా..

రష్మిక మందన్న లీడ్ రోల్‌లో తెరకెక్కుతున్న ఫీమేల్ –సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మైసా'. దర్శకుడు రవీంద్ర పుల్లే దర్శకత్వంలో అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. రష్మిక పుట్టినరోజు సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ పోస్టర్‌లో రష్మిక గాయాలతో నిండిన, యుద్ధం చేసినట్లుగా కనిపించే లుక్‌లో కనిపిస్తోంది. ఆమె ముఖం మీద మట్టి, పొగ, రక్తపు మరకలు కనిపి స్తుండగా, ముక్కు, చెంపలు, నుదుటిపై ఉన్న గాయాలు ఆమె పాత్ర ఎదు ర్కొన్న క్రూరత్వాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. అయినప్పటికీ, ఆమె కళ్లలో కనిపించే ఆగ్రహం, తీవ్రత మాత్రం ఏమాత్రం తగ్గలేదు. ఆ పాత్రకు అవసరమైన రా ఫెరోసిటీని అద్భుతంగా ప్రతిబింబిస్తోంది. గోండ్ తెగల సాంస్కృతిక నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రష్మికను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా, ఓ శక్తివంతమైన గోండ్ మహిళగా కనిపించనున్నారు. ఎమోషన్స్, హై-ఆక్టేన్ యాక్షన్ మేళవింపుతో, ఈ చిత్రం పాన్-ఇండియా స్థాయిలో భారీగా తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో ఈశ్వరీ రావు, గురు సోమసుందరం, రావు రమేష్ కీలక పాత్రలలో నటిస్తున్నారు.




## 15 ఏళ్ల ప్రాయంలోనే డీప్‌ఫేక్ వేధింపులు

**నాటి చేదు జ్ఞాపకాలపై జాన్వీ కపూర్ భావోద్వేగం!**

అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా సినీ రంగంలో అడుగుపెట్టిన జాన్వీ కపూర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా కొనసాగుతోంది. బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటూనే, తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు 'పెద్ది' సినిమాతో సిద్ధమవుతోంది. అయితే తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న జాన్వీ తన జీవితంలో ఎదురైన ఒక చేదు అనుభవాన్ని వెల్లడించి అందరినీ ఆలోచనలో పడేసింది. జాన్వీ కపూర్ మాట్లాడుతూ, తాను కేవలం 15 ఏళ్ల వయసులోనే డీప్‌ఫేక్ టెక్నాలజీ కారణంగా ఒక విచిత్రమైన ఘటనను ఎదుర్కొన్నానని తెలిపింది. "అప్పుడు నేను స్కూల్‌లో చదువుకుంటున్నాను. ఒక రోజు నా ఫ్రెండ్ ఒక అశ్లీల వెబ్‌సైట్‌లో నా ఫోటో ఉందని చెప్పాడు. అది నిజానికి నా ఫోటో కాదు... డీప్‌ఫేక్ ద్వారా తయారు చేసిన ఫోటో" అని ఆమె చెప్పుకొచ్చింది. ఈ సంఘటన తనపై తీవ్ర ప్రభావం చూపిందని జాన్వీ వెల్లడించింది. "ఆ ఫోటో గురించి తెలిసినప్పుడు నేను చాలా షాక్‌కు గురయ్యాను. ఏమి చేయాలో అర్థం కాలేదు. ఆ సమయంలో నేను చాలా బాధపడ్డాను. అదే సమయంలో సోషల్ మీడియా లో నైతికత ఎంత తక్కువగా ఉందో నాకు అర్థమైంది" అని ఆమె తెలిపింది. అప్పుడే నేను గ్రహించాను... భవిష్యత్తులో కూడా ఇలాంటి విషయాలు ఎదురవుతాయని. అందుకే ఇప్పుడు ఇలాంటి డీప్‌ఫేక్ ఫోటోలు వచ్చినా వాటిని ఎక్కువగా పట్టించుకోను అని జాన్వీ కపూర్ స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో టెక్నాలజీ దుర్వినియోగం ఎలా వ్యక్తిగత జీవితాలను ప్రభావితం చేస్తుందో ఈ ఘటన మరోసారి చూపిస్తోంది. ముఖ్యంగా డీప్‌ఫేక్ వంటి టెక్నాలజీ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, సెలబ్రిటీలే కాక సాధారణ ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే, జాన్వీ కపూర్ ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉంది. తెలుగు చిత్రం 'పెద్ది'తో పాటు బాలీవుడ్‌లో కూడా వరుస ప్రాజెక్టులతో ఆమె కెరీర్ పీక్‌లో కొనసాగుతోంది.



## యూనిక్ సైకలాజికల్ థ్రిల్లర్



మలయాళ సినిమా తన సహజమైన కథనం, సాంకేతిక నైపుణ్యంతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అగ్రశ్రేణి మలయాళ చిత్ర నిర్మాతలు ఇప్పుడు ప్రముఖ తెలుగు స్టార్లతో కలిసి పనిచేస్తున్నారు. 'మిన్నల్ మురళి' ఫేమ్ బాసిల్ జోసెఫ్, అల్లు అర్జున్‌తో ఒక సినిమాకు దర్శకత్వం వహించడానికి సిద్ధమవుతుండగా, 'కిష్కింధ కాండం', 'ఏకో' చిత్రాలతో పేరొందిన దిన్‌జీత్ అయ్యతన్, ప్రభాస్‌తో ఒక ప్రాజెక్ట్‌కు ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తెలుగులో యూనిక్ సైకలాజికల్ థ్రిల్లర్ వస్తోంది. గతంలో మలయాళ–తమిళ ద్విభాషా థ్రిల్లర్ మమ్ముట్టి 'స్ట్రీట్ లైట్స్'కి దర్శకత్వం వహించిన సినిమాటోగ్రాఫర్ షామ్‌దత్, ఇప్పుడు 'చౌర్య పాఠం'లో ఆకట్టుకున్న ఇంద్ర రామ్ హీరోగా నటిస్తున్న ఈ కొత్త చిత్రంతో తెలుగులో దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. వి. చూడామణి ఈ చిత్రాన్ని వి డ్రీమ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం 2 గా నిర్మిస్తున్నారు. ఆదివారం హీరో విజరు సేతుపతి ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను ఆవిష్కరించారు. 'డోంట్ స్లీప్' అనే ఆసక్తికరమైన టైటిల్‌తో ఈ సైకలాజికల్ థ్రిల్లర్ అలరించనుంది. ఫస్ట్–లుక్ పోస్టర్ లో రవీంద్ర విజరు పాత్ర, తుపాకీతో మంచు పర్వతాల మీదుగా ఇంద్ర రామ్‌ను వెంబడిస్తుండగా, ముందు భాగంలో హీరో కళ్ళు మూసుకుని, నుదుటిపై కట్టుతో కనిపించడం ఆసక్తికరంగా ఉంది. ఎమోషనల్‌గా, టెక్నికల్‌గా ఈ చిత్రం గొప్ప సైకాలజికల్ థ్రిల్లర్ అనుభూతిని ప్రేక్షకులకు అందించబోతుంది. ఈ చిత్రం త్వరలోనే థియేటర్లలో విడుదల కానుందని మేకర్స్ ప్రకటించారు. ఇంద్ర రామ్, రవీంద్ర విజరు, తబా రీమా, జ్యోతి బెనర్జీ, సునీల్ థాపా, ఆడుకలం నరేన్, కల్ప లత, అనీష్ కురువిల్లా, వెన్నెల కిషోర్, నాగి జబర్దస్త్, డాక్టర్ భద్రమ్, రఘుబాబు తదితరులు. నటిస్తున్న ఈ చిత్రానికి డైరెక్టర్, డీఓపీ : షామ్‌దత్, కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు: సజీర్ బాబా, లూనా జబిన్, నిర్మాత: వి చూడామణి, సంగీతం: గోకుల్ హర్షన్, ప్రొడక్షన్ డిజైన్: మోనికా రామకృష్ణ.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,